Licenced to Post without Prepayment (PMG/VJ/PWPP/17/2009-11)

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు స్థాపితం: 1930 జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

Longest Living Newspaper in Telugu Journalism

జిమ్మిక్కైమ

సంపుటి: 82 • సంచిక: 39 • 30-9-2011 శుక్రవారం • పేజీలు: 16 • విడి ప్రతి: రూ.5/-

జిమ్మిక్కైమ
పాగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190
జీవిత చందా రూ.1000లు
సంవత్సర చందా
స్వదేశంలో రూ.200లు
విదేశాలకు రూ.1000లు


a *** hotel with 5 star comforts
D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
G.T.Road, Nellore - 524 003.(A.P)
Ph: 0861 - 2317777
email - drutthama@yahoo.co.in




దినేష్‌కు ప్రధాని ప్రశంస

రాష్ట్ర డిజిపి దినేష్‌రెడ్డికి అరుదైన గౌరవం లభించింది. ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ నుంచి ప్రత్యేకమైన అభినందనలు అందుకొన్నాడాయన. ఇటీవల ఢిల్లీలో జరిగిన డిజిపిల సమావేశంలో దినేష్‌రెడ్డిని తనకు పరిచయం చేయగానే, "నువ్వు చాలా బాగా పని చేస్తున్నావని నాకు తెలిసింది, వెరీ గుడ్, అదే కొనసాగించు" అని చెప్పి, భుజం తట్టాడు ప్రధాని. దేశమంతటి నుంచి వచ్చిన డిజిపిలు ఆయన్ను చూసి అసూయపడేట్లు వుండిందా సన్నివేశం.

అయితే దినేష్‌రెడ్డి చేసిన ఏ పని ప్రధానికి అంతగా నచ్చింది అన్నది తెలియదు. ఆయన చెప్పలేదు. విజిలెన్స్ కమిషనర్‌గా ఎమ్మార్ అక్రమాలపై నిజాయితీతో కూడిన నివేదిక ఇవ్వడమా లేక రాష్ట్రంలో నక్సల్స్ అణిచివేత దినేష్ వల్లనే జరుగుతున్నదన్న భావనా అన్నది దినేష్‌రెడ్డికి కూడా అర్థం కాలేదు. ఏమైతేనేమి, ప్రధానమంత్రి వంటి వున్నత స్థాయి జాతీయ నేతల దృష్టిలో పడడం దినేష్‌రెడ్డి అదృష్టం. ఆయనకు మా అభినందనలు.

కార్టూన్ స్కేప్



అమ్మ కానుకగా తెలంగాణ?

ప్రజలలో పెల్లుబుకుతున్న ఆకాంక్షను అణిచి పెడితే ప్రమాదమన్న నిజాన్ని ఢిల్లీ పెద్దలు గ్రహించారు. ఉత్తర దక్షిణ భారతాలకు వారధి వంటి ప్రాంతం అరాచకమయం కావడం దేశానికి హితం కాదన్న భావన అందరిలో కల్గుతున్నది.

విసుగు, విరక్తి తెప్పిస్తున్న తెలంగాణ సమస్యకు ముగింపు పలకాలన్న తుది నిర్ణయానికి అధిష్టానం వచ్చినట్లు తెలుస్తున్నది. రెండున్నర వారాలుగా ఆ ప్రాంతం జనజీవితాన్ని స్తంభింప చేసిన సకల జనుల సమ్మె ఢిల్లీ పెద్దలలో ఆలోచనలు మొలకెత్తించింది. ప్రజలలో రాష్ట్ర విభజన పట్ల ప్రగాఢమైన ఆకాంక్ష వున్నందువల్లనే ఈ సమ్మె అంతగా విజయవంతమైందన్నది నిజం.

ఒక్క ప్రభుత్వ ఉద్యోగులే కాదు. తెలంగాణ జిల్లాలలో సమ్మెలో పాల్గొనని వర్గం లేదు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, సింగరేణి బొగ్గు గని కార్మికులు, ఆర్టీసి కార్మికులు, కల్లు గీసే గీత పనివారు, క్షురకులు, చివరకు శుభకార్యాలలో సన్నాయి వాయించే వారు కూడా సమ్మె కట్టి వున్నారక్కడ. ఆఖరకు అర్చకులు సైతం దేముళ్లకు సెలవులు ఇచ్చేశారు. దీపం వెలిగించి ఆలయ తలుపులు మూసి వేస్తున్నారు. జీతాలివ్వమని బెదరించినా, ఎస్మా చట్టంతో జైళ్లలో కుక్కుతామని భయ పెట్టినా ఎవరూ లెక్క చేయడం లేదు.

ఇదేదో కెసిఆర్ వ్యూహ చతురత వల్లనో, టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపర దక్షత వల్లనో జరుగుతున్న ఆందోళన కాదు. ప్రజలు ఎవరికి వారుగా స్వచ్ఛందంగా వీధులలోకి వచ్చి తమ మనసులలోని బలీయమైన ఆకాంక్షను వ్యక్తం చేస్తుండడం వల్లనే ఇంత ఉధృత రూపం ధరించింది ఉద్యమం. రాజకీయవాదుల ప్రమేయం లేనందువల్లనే ఉద్యమం అంత ప్రశాంతంగా, అహింసాయుతంగా నడుస్తున్నది. ప్రజాస్వామ్యయుతంగా జరిగే ఉద్యమాలలో ఇంతకంటే ఎవరు చేయగల్గిందీ ఏదీ లేదు. ప్రజల సహనాన్ని, ఓర్పును ఇంతకంటే అధికంగా పరీక్షకు పెట్టడం ఎవరికీ క్షేమం కాదు. కేవలం రాజకీయ పరమైన ఉద్యమాలు, ఆందోళనలు ఎదుర్కోవడం వేరు. ప్రజల హృదయాలలో నుంచి పెల్లుబికే కోరికలను ఎదుర్కోవడం వేరు. రెండింటికీ చాలా తేడా వుంటుంది. ఆ తేడా, ఆ అవసరం కేంద్ర నేతలు గుర్తించారనే అన్పిస్తున్నది.

రెండు రోజుల పాటు నడిచిన రైళ్ల నిలిపివేత కార్యక్రమం తెలంగాణా అంశం ప్రాధాన్యతను దేశానికంతా తెలియజేసింది. ఉత్తర దక్షిణ భారత దేశాలకు వారధిగా వున్న తెలంగాణ భౌగోళిక ప్రాముఖ్యతను గుర్తు చేసింది. ఇంత కీలకమైన ప్రాంతాన్ని ఆందోళనల అగ్నిగుండంగా మార్చితే దేశానికి ఎంతో ప్రమాదమన్న భావనతోనే అధిష్టానం పెద్దలు ఈ సమస్యకు ముగింపు పలకాలన్న నిర్ణయానికి వచ్చారని చెప్తున్నారు.

రేపు డిసెంబర్ 9తేది సోనియాగాంధీ జన్మదిన కానుకగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించబోతున్నట్లు త్వరలోనే ఒక ప్రకటన వెలువడవచ్చునని చెప్తున్నారు. ఇప్పటికిప్పుడు రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేస్తున్నట్లు కాకుండా, అందుకు కావల్సిన చట్టపరమైన తతంగం మొదలు పెడతామనే సూచనకు మాత్రమే ఈ ప్రకటన పరిమితం కావచ్చు. రాష్ట్ర విభజనలో చాలా సున్నితమైన అంశాలు ఇమిడి వుంటాయి. రెండు రాష్ట్రాలకు రాజధానులు, రెండింటి మధ్య నీళ్లు, విద్యుత్, బొగ్గు

కొరవ 14వ పేజీలో



జగన్ మోజు తగ్గలేదు!

వైఎస్ జగన్ కృష్ణాజిల్లా ఓదార్పు యాత్ర ముగిసింది. నెల రోజులకు పైగా ఆ జిల్లాలో గ్రామ గ్రామం చుట్టి వచ్చాడు. ఆ పర్యటన జరిగిన తీరు పరిశీలకులను ఆశ్చర్యంలో ముంచెత్తుతున్నది. అర్ధరాత్రి అపరాత్రి అన్న తేడా లేకుండా తమ వూర్లకు వచ్చిన జగన్‌కు కృష్ణాజిల్లా వాసులు బ్రహ్మరథం పట్టారన్నది వాస్తవం. రాజకీయంగా ఎంతో చైతన్యం కల్గిన జిల్లా అది. కులాల కుమ్ములాటలు ముమ్మరంగా జరిగే జిల్లా కూడా.

జగన్ ఇప్పుడు ఏ పరిస్థితిలో వున్నాడో అందరికీ తెలుసు. సిబిఐ కేసులు గొంతుకు ఉచ్చువలె బిగుసుకొని వున్నాయి. ఏ క్షణంలో జైలుకు వెళ్లవలసి వస్తుందో అన్న భయాందోళనలతో సతమతమౌతున్నాడు. ఆయన కంపెనీలన్నిటిలో సిబిఐ అధికారులు తిష్టవేసి వున్నారు. విజయసాయి రెడ్డి వంటి ముఖ్య నిర్వాహకులను వారాల తరబడి తమ ఆధీనంలో పెట్టుకొని వున్నారు. దీనికి అదనంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ మొదలైనప్పటి నుంచి ఎప్పుడేమి జరుగుతుందో తెలియని భయం. విదేశాల నుంచి రప్పించిన వందల కోట్ల రూపాయల లావాదేవీలు, కలకత్తాలో స్థాపించిన బినామీ కంపెనీలు మెడకు పాముల వలె చుట్టుకొంటున్నాయి. ఈ కేసులలో ఏ మాత్రం ఆధారం దొరికినా తాను జైలుకు వెళ్లక తప్పక పోవడమే కాదు, తనను రాజకీయంగా బ్రతికిస్తున్న

కొరవ 16వ పేజీలో

ఇది పద్ధతి కాదు

తెలంగాణ ఉద్యమకారులను రెచ్చగొట్టడానికి మొన్న 27వ తేది విజయవాడ ఎమ్వీ లగడపాటి రాజగోపాల్ ఆడిన రాజకీయ నాటకం గర్హనీయమైనది. రెండు వారాలుగా నడుస్తున్న సకల జనుల సమ్మె హింసామార్గం పట్టకుండా ఉద్యోగులు చాలా సంయమనం పాటిస్తున్నారు. ప్రభుత్వము, పోలీస్ యంత్రాంగం కూడా ఎంతో నిగ్రహం పాటిస్తున్నాయి. అందువల్లనే ఉద్యమం ఉధృత రూపం ధరించినా, వేల సంఖ్యలో ఉద్యోగులు, లక్షల సంఖ్యలో విద్యార్థులు వీధులలో ఆందోళనలు చేస్తున్నా అవాంఛనీయ సంఘటనలు లేవు. ప్రజలకు కష్టాలున్నప్పటికీ పరిస్థితి ప్రశాంతంగా వుంది.

నిశ్చలంగా వున్న నీటి కొలనులో రాయి విసిరినట్లు వ్యవహరించాడు రాజగోపాల్. సీమాంధ్ర ఉద్యోగులను పరామర్శించే నెపంతో ఆర్‌టిఓ ఆఫీసుకు వెళ్లి, ఉద్యమకారులను రెచ్చగొట్టాడు. పోలీస్ బ్రతిమలాడినా వినకుండా హఠం పట్టాడు. ఉద్యమకారులతో నేను మాట్లాడాలి అంటూ మొండితనం చూపించాడు. పోలీసులు సంయమనంతో జాగ్రత్త పడబట్టి సరిపోయింది కానీ, లేకుంటే ఈ వివాదంతో హైద్రాబాదు నగరం అగ్నిగుండంగా మారి ఉండేది.

ప్రజాస్వామ్యంలో ఎవరి అభిప్రాయాలు వారు చెప్పుకొనే స్వేచ్ఛ ఉంది. రాజగోపాల్‌కు తెలంగాణ వేర్పాటు ఇష్టం లేకుంటే ఆ వాదాన్ని ప్రచారం చేసుకోవడానికి సవాలక్ష మార్గాలున్నాయి. వాటికి ఎవరూ అభ్యంతరం చెప్పరు. కానీ ఉద్యమకారులను రెచ్చగొట్టి, ఘర్షణ వాతావరణం సృష్టించాలనుకోవడం మాత్రం గర్హనీయం. తెలంగాణ వాదులను ఎదుర్కొన్న మొనగాడిగా సీమాంధ్రలో గుర్తింపు పొందాలన్న చవకబారు దురుద్దేశం తప్ప ఈ సంఘటనకు వేరే కారణం కన్పించడం లేదు. ఉద్యమకారులు ఆర్‌టిఓ అధికారి మీద చేయి చేసుకోవడం ముమ్మాటికీ తప్పే. అయితే అది ప్రణాళికాబద్ధంగా జరిగిన హింసాయుత సంఘటన కాదు. గుంపులో తలెత్తే ఆవేశంలో ఎవరో ఒక దుండగుడు చేసిన తప్పిదం మాత్రమే. ఉద్యమం అన్న తర్వాత అటువంటి సంఘటనలు జరగడం సహజం. అందుకు బాధ్యుడైన వ్యక్తిని పోలీసులు గుర్తించారు, కేసు పెట్టారు, అరెస్ట్ చేశారు. చట్టం తన పని తాను చేసింది. దాన్ని అంతటితో వదలి వేయడం అందరి ఆరోగ్యాలకు శ్రేయస్కరం.

కెసిఆర్ తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన తొలి సంవత్సరంలో ఆ ప్రాంతం ప్రజలు దానికి పెద్ద ప్రాధాన్యత ఇవ్వలేదు. నల్గొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం వంటి జిల్లాలలో ఉద్యమ ఊసే లేదు. కానీ లగడపాటి రాజగోపాల్ తరచూ చేసే రెచ్చగొట్టే ఉపన్యాసాలు, చవకబారు ప్రకటనలు, సర్కస్ పల్టీల వల్ల తెలంగాణ ప్రజలలో తమను ఆంధ్రులు అవమానిస్తున్నారన్న ఆవేదన మొలకెత్తింది. దాని ఫలితమే నిన్న మొన్నటి వరకు ఉద్యమ ఊసేలేని ప్రాంతాలలో కూడా ఉధృతంగా పెరిగి పోవడం. అయితే అదృష్టవశాత్తు తెలంగాణ ఉద్యమకారులు ఇంతవరకు తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతున్నారే తప్ప తమ ప్రాంతంలో వున్న ఆంధ్రుల జోలికి రావడం లేదు. వారిని ఏ రకంగానూ ఇబ్బంది పెట్టడం లేదు. తమ కంటూ కొత్త రాష్ట్రం వచ్చినా ఇక్కడ స్థిరపడిన ఆంధ్రులకు చింతాకంత చికాకు ఉండదని హామీ ఇస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయినా, ఆంధ్ర ప్రజలు అన్నదమ్ముల వలె మెలగాలే తప్ప ఒకరినొకరు శత్రువులుగా చూసుకొనే విద్వేషభావాలు రగలకూడదు.

లగడపాటి రాజగోపాల్ వంటి రాజకీయవాదులు తమ ప్రాబల్యం కోసం, ప్రచారం కోసం ఇటువంటి చవకబారు ఎత్తుగడలు మానుకోవడం మంచిది. దానివల్ల వారికి వచ్చే ప్రచారం కొంచెం. కానీ దాని ఫలితంగా లక్షలాది ప్రజల జీవితాలు చిందర వందర అవుతాయి. రెండు ప్రాంతాల మధ్య శాశ్వత శత్రుత్వం రగులుకొనే ప్రమాదం వుంది. రాష్ట్ర విభజనను వ్యతిరేకించే వారు కూడా తన పోకడను నిరసిస్తున్నారన్న నిజాన్ని అర్థం చేసుకొని బాధ్యత కల్గిన ప్రజా ప్రతినిధిగా మెలగాలని లగడపాటి రాజగోపాల్‌కు మా వినతి.

జమీన్‌రైతు

జనవాణి

అన్నిచోట్ల విఫలమైన ఆధార్!

ఆరేళ్ల క్రితం బ్రిటన్‌లో ఆల్ ఇన్ వన్ పథకం పేరిట ఆధార్ కార్డు లిచ్చారు. అమెరికాలోని సోషల్ సెక్యూరిటీ కార్డుల పేరిట ఆధార్ కార్డు లిచ్చారు. అమెరికాలో ఒక్క ఏడాదిలోనే మిలియన్ కార్డులు దుర్వినియోగ మయ్యాయని రెండేళ్లలోనే ఈ పథకానికి స్వస్తిపలికారు. ఇప్పుడేమో మనం ఈ పథకాన్ని అందిపుచ్చుకొని 50వేల కోట్ల రూపాయలు బూడిదపాలు చేస్తున్నందుకు నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదు. వ్యక్తిగత అడ్రస్‌ల నిరూపణకు రేషన్, పాన్‌కార్డులతోపాటు డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు కార్డు, క్రెడిట్, ఎటిఎం కార్డులున్నాక ఇంకా ఆధార్‌కార్డు ఎందుకో? ప్రభుత్వానికి అనవసరపు ఖర్చు ప్రజలకు ఆయాసం తెప్పించను ఆధార్‌కార్డులనవచ్చు.

పి.సుధామయి నెల్లూరు

మన్మోహన్ సాధించిందేమిటి?

యుపిఏ ప్రభుత్వ హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. సామాన్య కుటుంబీకుడు దేన్నీ కొని తినే స్థితిలో లేడు. నిత్యావసర వస్తువులే కాదు పెట్రోల్, డీజిల్ ధరలను లెక్కలేనన్నిసార్లు పెంచి ప్రజలు గింజుకొనేట్లు చేశారు. వాజ్‌పాయి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ధరలను అదుపులో వుంచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ పెంచింది. నేడు ఆర్థికవేత్త అంటున్న మన్మోహన్‌సింగ్ ప్రధానిగా వున్నకాలంలో రూపాయి విలువ తగ్గింది. అన్ని రంగాల్లో యుపిఏ ప్రభుత్వం దేశాన్ని దిగజార్చింది. అవినీతిని మాత్రం పెంచింది.

కె.రమణయ్య నెల్లూరు

గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ పెంచండి!

మన రాష్ట్రంలో గిరిజనాభివృద్ధి కోసం కార్పొరేషన్‌ను స్థాపించారు. కాని ఈ కార్పొరేషన్ నేతృత్వంలో గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్ సరిలేదు. నెల్లూరు సుబేదారుపేటలోని గిరిజన స్టోరులో ఎప్పుడు వెళ్లి అడిగినా చింతపండు, కుంకుళ్లు, కరక్కాయ, చీపుర్లు లేవంటారు. గిరిజన కార్పొరేషన్ ఉత్పత్తులను రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందుబాటులో తెస్తే బాగుంటుంది.

పి.అరుణకుమారి నెల్లూరు

విద్యుత్‌కోత దారుణం

బొగ్గు గనుల్లోని కార్మికులు ప్రత్యేక తెలంగాణ కావాలంటూ సమ్మెకు దిగడంతో బొగ్గు ఉత్పత్తి లేక థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. ఈ సాకుతో రాష్ట్రంలో వేళాపాళాలేని విద్యుత్ కోతలు విధిస్తున్నారు. నగరాల్లో నాలుగు గంటలు, మండల కేంద్రాల్లో ఆరు గంటలు, గ్రామాల్లో 12 గంటల కోత దారుణం.

కొరవ 14వ పేజీలో

70 ఏళ్ల క్రితం ఈవారం

4-10-1941
పేజీలు : 8 వెల: అణా

నెల్లూరు ముచ్చట్లు

కలెక్టర్ శెలవు

జిల్లా కలెక్టర్ కరంతుల్లా సాహెబుగారి శెలవు రద్దుచేయబడినదట. ప్రజలు రొట్టె కోరితే ప్రభుత్వము వారు రాయి చేతుల్లో బెట్టారేమి?

గాంధీ జయంతి

నెల్లూరులో గాంధీ జయంతి ఉత్సవానికి గూడ లైసెన్సు నిరాకరించారు.

ఔను మనోవాక్కాయ కర్మలందు అహింసాద్రతోద్ధారకునికి ఈ శాస్తి జరగవలసిందే!

నెల్లూరు యానాదిపాళెంలో మాత్రం 2వ తేది గాంధీ జయంతి జరిగింది. 45 మంది స్త్రీలు ఆ పగలంతా వడికి గాంధీగారికి 73వేల గజాల నూలు పంపిరి.

సూళ్లూరుపేట మంత్రసాని

డాక్టరు గారూ! కాన్పు కేసులలో నాయుడుపేట మంత్రసానిని పిలిపించమని వ్యక్తులను తాము కోరడం, ఆమె రావడం, ఇద్దరు మంత్రసానులు సవతుల కొట్లాట మాదిరి పోట్లాడుకోవడం ఏమిటండీ?

ఇకనన్నా అలా చేయరు గదా?

మోపూరు కొత్త రెడ్డి

కొత్త రెడ్డి రైతుల వద్ద కొంత వసూలు చేసి రశీదులు ఇవ్వలేదని మొత్తుకొంటున్నాడు. ఎస్టేటువారు విచారించి రైతులకు ముదరా ఇప్పించకుంటే ఎట్లా?

50 ఏళ్ల క్రితం ఈవారం

29-9-1961
పేజీలు: 12 వెల: 0-20 న.పై

నెల్లూరు
ఎలక్షన్ ముచ్చట్లు

నెల్లూరు జిల్లాకు సంబంధించి నాయకత్రయ నిర్ణయాలు ప్రకటింపబడినవి. జిల్లా కాంగ్రెస్ సంఘం సూచించిన వాటిలో నాయకత్రయం సర్వేపల్లి, కోవూరు, బుచ్చికి సంబంధించి మాత్రం మార్పులు చేసింది. సర్వేపల్లికి వంగల్లు కోదండరామిరెడ్డిని, కోవూరుకు రేబాల దశరధరామారెడ్డిని, బుచ్చికి మంగళగిరి నానాదాసును నాయకత్రయ సంఘం సిఫారసు చేసింది.

నెల్లూరులో తెలియడంలో ఈ మార్పులు సుబ్బారెడ్డిగారి సమ్మతితోనే జరిగాయని; గోపాలరెడ్డి గారు గత పర్యాయం హైదరాబాద్ వచ్చినప్పుడు బ్రహ్మానందరెడ్డి గారి బసలో వీరు సమావేశమై, చర్చించి ఈ మార్పులకు అంగీకరించారని, అందువల్ల ఇప్పుడు సుబ్బారెడ్డి వ్యతిరేకించే ప్రశ్నలేదని అంటున్నారు. ఇది యదార్థమైతే సంతోషించదగినదే.

అసలు సుబ్బారెడ్డి, దశరధరామారెడ్డి కోవూరుకు రావడానికి మొదటి నుంచి సుముఖుడేనని, వారు కోవూరులో నియమింపబడాలని అభిప్రాయపడుతుండినారని అంటారు. అట్లనే కోదండరామిరెడ్డికి స్థానం లేకుండా చేయాలనే పట్టుదల వ్యక్తిగతంగా సుబ్బారెడ్డికి లేదని గూడా అంటారు. ఈ కారణం వల్ల గూడా ఇక నాయకత్రయ సంఘం మార్పులకు వీరి ప్రతికూలత వుండదనే రాజకీయ వర్గాలు భావిస్తున్నవి.

నెల్లూరు ముచ్చట్లు

మాడు పగిలే ఎండ - నాలుగు చినుకులు!

గత వారం పది రోజులుగా అదర గొడుతున్న ఎండలకు నెల్లూరీయులు పరేషాన్ అయిపోతున్నారు. ఎండా కాలాన్ని మళ్లీ గుర్తుచేస్తూ 40 డిగ్రీల సెంటిగ్రేడ్‌తో ఎండ మాడు పగులగొడు తుండడంతో జనం అల్లాడి పోతున్నారు. కరెంట్ కోత, ఉబ్బ, ఏదో సమయంలో రాలే నాలుగు చినుకులతో మళ్లీ ఎండ పెరిగిపోతూనే వుంది. తుఫాన్ వస్తే తప్ప నెల్లూరులో వర్షాలు కురవవేమో!

ట్రంకురోడ్డును త్రవ్వేశారు!

రోడ్డు విస్తరణ పేరిట బొల్లినేని హాస్పిటల్ నుంచి నిప్పో ఫ్యాక్టరీ వరకు ట్రంకురోడ్డును ఎడాపెడా త్రవ్వేశారు. యంత్రాలతో ఈ పని చేయడం మూలంగా డ్రైనేజి పైపులు చాలా చోట్ల పగిలిపోయాయి. ఒక పద్ధతి ప్రకారం కొంతమేర రోడ్డు పని పూర్తిచేసి ఆ తర్వాత ఇంకొంత చేస్తే బాగుండేది. రోడ్డు త్రవ్వేసిన చోట ఎటువంటి ప్రమాద సూచికలు పెట్టలేదు. రాజరాజేశ్వరమ్మ బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో ఈ ప్రాంతంలో రోడ్డు పనుల మూలంగా వన్‌వే ప్రయాణం జనాలకు పిచ్చిపట్టి స్తుంది. రోడ్డు విస్తరణ పనులు చేపట్టను సెప్టెంబర్, అక్టోబర్ నెలలు అనను కూలం. అయినా ఈ పని చేయమన్న వారిని, చేస్తున్న వారిని నియంత్రించే దెవరు?

కూరగాయల మార్కెట్‌లో సిమెంటు రోడ్డు!

నెల్లూరు ఎసి కూరగాయల మార్కెట్‌లోపల సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టారు. అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా వుండడం వల్ల చిన్నపాటి వర్షంపడితే మార్కెట్ రొచ్చురొచ్చుగా తయారయ్యేది. ఈ రొచ్చులో కూరగాయల వ్యర్థాలు వేయడంతో జనం కాలు పెట్టలేని పరి స్థితి నెలకొని వుండేది. ఇక్కడ సిమెంట్ రోడ్డు పనులు చేపట్టను జాయింట్ కలెక్టర్ సౌరభ్‌గౌర్, అదనపు కలెక్టర్ లక్ష్మీకాంతం ప్రత్యేక చొరవ చూపడం వల్ల కార్యరూపం దాల్చింది.

మటన్ మార్కెట్‌ను అభివృద్ధి చేయరా?

నెల్లూరు డైకస్ రోడ్డులో చేపలు, మాంసం మార్కెట్ ఒకేచోట వుండేవి. ఇటీవల అత్యాధునిక చేపల మార్కెట్ కట్టారు. చేపలమ్ముకొనే వారినే ఈ మార్కె ట్‌కు పంపారు. మాంసం వ్యాపారులను మాత్రం గతంలో ఆధునిక కబేళా అంటూ కట్టిన అసంపూర్తి భవన నిర్మాణ ప్రాంగణంలోనే వుంచేశారు. కనీస సౌకర్యాలులేని ఈ ప్రాంతంలో కోస్తున్న పొట్టేలు, మేకలు, కోళ్ల మాంసాన్నే మెజార్టీ శాతం నగర ప్రజలు తినాల్సి వస్తుంది. ఆధునిక కబేళాలో కొన్ని నిర్మా ణాలు, మార్పుచేర్పులు చేపడితే కొత్త మాంసం మార్కెట్ అందుబాటులోనికి వస్తుంది.

రోశయ్యకు సన్మానం

తమిళనాడు గవర్నర్‌గా నియమితు లైన కొణిజేటి రోశయ్యకు నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ నేతృత్వంలో 1వ తేది దర్గామిట్టలోని స్వర్ణవేదికలో సన్మా నం చేయనున్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా ఈ సన్మానం జరుగుతుంది. ఈ సన్మాన సభలో నెల్లూరు కార్పొరేషన్ స్మూళ్ల పరిధిలోని పిల్లలతోపాటు జిల్లా లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల్లో 500లకు పైగా మార్కులు తెచ్చుకొన్న విద్యార్థులను సన్మానిస్తారు.

వివేకా కిండల్

గాలి జనార్దన్‌రెడ్డి, వైఎస్ జగన్మో హన్‌రెడ్డిలను రూరల్ ఎమ్మెల్యే వివేకా నందరెడ్డి మరోసారి కిండల్ చేస్తూ మాట్లాడారు. 26వ తేది దందువారి వీధి లోని మునిసిపల్ హైస్కూల్‌లో జరిగిన పొదుపు మహిళల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పొదుపు మహిళలు ప్రభుత్వం ఇస్తున్న పావలావడ్డీ పథకంలో రుణం తీసుకొని లక్షాధికారులు కావాలే తప్ప గాలి జనా ర్దన్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డిలా అత్యాశకు పోతే అసలుకే మోసం వస్తుందన్నారు. మనీ సర్కులేషన్ స్కీంలలో పెట్టుబడి కూడా అత్యాశ అన్నారు. నాకు మరో నాలుగు సార్లు ఎమ్మెల్యే కావాలని వుంది. అయిపోతానా? కొన్నిసార్లు ఆశ అణచు కొని జీవించకతప్పదని వివేకా చెప్పుకొ చ్చాడు. మోకాలు ఆపరేషన్ తర్వాత వివే కాలో ఏదో మార్పు కనపడుతున్నట్లుంది!

అనిల్‌కుమార్‌కు పదవి

నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షు డిగా నియమించారు. ఇంతకంటే పెద్ద పదవి ఇవ్వాల్సినంత సేవ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనిల్ చేస్తున్నాడు.

తప్పుచేశానన్న చంద్రబాబు

తెలుగుదేశం పార్టీ సర్వాధినేత నారా చంద్రబాబు నాయుడు గత వారంలో మూడు రోజులపాటు నెల్లూ రులో వివిధ కార్యక్రమాల్లో బిజీ బిజీగా గడిపారు. మినీ బైపాస్ రోడ్డులోని జివిఆర్ గ్రాండ్ కళ్యాణ మండపంలో జరి గిన మేధావుల సదస్సులో ముఖ్యమం త్రిగా తాను చేసిన తప్పులను సభాము ఖంగా ఒప్పుకొన్నారు. చరిత్రలో తన పేరు శాశ్వతంగా నిలవా లన్న ఆశతో అన్ని వర్గాల ఉద్యోగులు, ప్రజలపై పెట్టిన ఒత్తిడి తనపాలిట భస్మా సుర హస్తమయ్యింద న్నారు. నీతివంతమైన రాజకీయాలు నడ పనే గత 32 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో వున్నానని, ఏదైనా వ్యాపారాలు చేసు కొంటే బాగా గడించే అవకాశమున్నా ప్రజా సేవకే కట్టుబడి వున్నా నన్నారు. ఎన్నికల సం స్కరణలు చేపడితే నీతిపరులు రాజకీ యాల్లోకి వస్తారని ఆ దిశగా తెలుగుదేశం పార్టీ పోరాడుతుంద న్నారు. తెలంగాణ సమస్య సున్నితమైన విషయమని రాష్ట్రం లోని రెండు ప్రాం తాలు తనకు సమాన మని చంద్రబాబు కుండబద్దలు కొట్టాడు. ఈ సదస్సు విజయవంతమయ్యేందుకు న్యాయవాది హనుమంతరావు బాగా కష్ట పడ్డారు.

ఎస్పీని రొచ్చులోకి లాగారు

మనీ సర్కులేషన్ స్కీంలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముక్కుతాడు వేసిన ఎస్పీ బి.వి.రమణకుమార్‌ను సైతం రొచ్చులోకి లాగారు. నెల్లూరు పొగతోటలో మనీ సర్కులేషన్ స్కీం నిర్వహించి 14 కోట్ల రూపాయలు వసూలు చేసిన డాక్టర్ సురేష్‌కుమార్ యాదవ్‌పై చట్టపరమైన చర్యలను తీసుకోవడంలో పోలీసుల ఆల స్యం వెనుక ఎస్పీ ఆదేశాలే కారణమని దుమ్మెత్తి పోశారు. ప్రేమ పెళ్లి చేసుకొన్న ఎస్పీలో కులాభిమానం అసలు కనప డదు. మనీ సర్కులేషన్ స్కీం వ్యవహా రంలో ప్రజలవైపు నిలబడడంతో ఎస్పీ నీలాపనిందలు భరించాల్సి వస్తుంది.

సరస్వతి నిధికి భూరి విరాళం

జిల్లా కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి మానస పుత్రిక సరస్వతి నిధికి నెల్లూరీయుడు, అమెరికాలో స్థిరపడ్డ నిడిగుంటపాళెం వాసి డాక్టర్ ప్రేమ్‌సాగర్‌రెడ్డి ఐదు లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆయన మిత్రుడు సుగుణా కర్‌రెడ్డి 27వ తేది జిల్లా కలెక్టర్‌ను కలసి అందించారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త పద్మ భూషణ్ జివికె రెడ్డి కూడా సరస్వతి నిధికి ఐదు లక్షల రూపాయల విరాళాన్ని అం దించారు.

ఆనం బ్రదర్స్‌పై పోరాటంలో విఫలం

నెల్లూరు నగరంలో ఆనం బ్రద ర్స్‌కు వ్యతిరేక పోరాటంలో తెలుగుదేశం పార్టీ విఫలమయ్యిందని తెలుగుదేశం పార్టీ సర్వాధినేత చంద్రబాబునాయుడు అభిప్రాయపడ్డాడు. తన జిల్లా పర్యట నలో నియోజకవర్గాల సమీక్షలో ఆయన నగర, రూరల్ ప్రాంత నేతలతో మాట్లా డుతూ నగరపాలక సంస్థలో అక్రమా లను వెలుగులోకి తేవడంలో, బాధితుల పక్షాన పోరాటం చేయడంలో వెనుక బడ్డారు. మైనార్టీ పక్షాన ఉద్యమాలు లేవు. గ్రామీణ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి మరీ ఘోరంగా వుందనేసరికి కిలారి వెంకటస్వామి నాయుడు లేచి లేదు సార్ అనడంతో ఏయ్... నాయుడు నాకంతా తెలుసు. మిమ్మల్ని మీరు మోసపుచ్చుకొని పార్టీని భ్రష్టుపట్టించవద్దని చంద్రబాబు సుతిమెత్తగా మందలించారు.

రూరల్ డిఎస్పీ

నెల్లూరు రూరల్ డిఎస్పీగా బాల వెంకటేశ్వరరావు 23వ తేది బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు విజిలెన్స్ డిఎస్పీగా పనిచేస్తూ ఇక్కడకు బదలీ అయ్యారు.


గోవర్ధన్‌రెడ్డికి కోవూరు బాధ్యతలు!

కోవూరు తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్‌గా ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డిని చంద్ర బాబునాయుడు నియమించారు. ఉదయ గిరి, ఆత్మకూరు ఇన్‌ఛార్జీల నియామకం తర్వాత చేస్తానన్నారు.

కొరవ 14వ పేజీలో







మనీ స్కీం పేరుతో వంచించిన డాక్టర్!

◆ బ్రహ్మాండంగా ప్రాక్టీస్ - మరి ఈ అల్ప బుద్ధి ఏమిటో?

మనీస్కీం బాధితులు రోజురోజుకు అధికం అవుతుండగా, అంతేమేర ప్రజలను వంచించి డబ్బులు కాజేసేవారు ఎక్కువవుతున్నారు. ప్రజలకు వైద్యం చేసే డాక్టరే ఇలాంటి వంచనకు దిగడం నగరంలో కలకలం రేపింది. పొగతోటలో సాయికృప డయాబిటిస్ హాస్పిటల్ నిర్వహించే డాక్టర్ సురేష్‌బాబు యాదవ్ మనీస్కీం పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల నుంచి దాదాపు 14కోట్ల రూపాయలు వసూలు చేశాడట. యూత్ అండ్ స్ట్రెంగ్త్ సంస్థ పేరుతో డాక్టర్ వివిధ ప్రాంతాల వారిని అధిక మొత్తం ఇస్తామని ఆశ చూపి వసూళ్లకు పాల్పడ్డాడు. ఒకటి రెండు వాయిదాలు సక్రమంగా చెల్లించిన తర్వాత నగదు చెల్లించడం మానేశాడట. ప్రజల నుంచి వసూలు చేసిన కోట్లాది రూపాయలను రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి మళ్లించి చెల్లింపులు నిలిపి వేయడంతో నగదు కట్టిన బాధితులు మయూరి హోటల్ వెనుకవైపు గల హాస్పిటల్ వద్దకు చేరి ఆందోళనకు దిగడంతో సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు డాక్టర్ సురేష్‌బాబును, ఆయనకు సహకరించిన రామయ్య అనే వ్యక్తిని స్టేషన్‌కు తరలించారు. ఇక్కడే పోలీసులు డ్రామాకు దిగారు. అసలు సూత్రధారి డాక్టర్‌ను ప్రక్కనపెట్టి రామయ్యను ముందుంచి



డాక్టర్ సురేష్‌బాబు పొగతోటలో నిర్వహించే హాస్పిటల్.

ఆయనే డాక్టర్ అంటూ ఫోటోగ్రాఫర్లకు చెప్పడంతో వారు పొరబడి ఈ ఫోటోలు పత్రికల్లో వేశారు. అంతేకాకుండా డాక్టర్ సురేష్ యాదవ్ కులస్తుడే అయిన పోలీస్ ఉన్నతాధికారి ఈ గొడవ నుంచి డాక్టర్‌ను తప్పించేందుకు ప్రయత్నిస్తున్నాడనే ఆరోపణలు రావడంతో బాధితులు ఇక తమకు ఎవరు న్యాయం చేస్తారని వాపోతున్నారు. ఇది ఇలా వుండగా ఎస్పీ మాత్రం ఈ గొడవకు తనకు సంబంధం లేదని పొగతోటలో డాక్టర్ తనకు బంధువు కాదని తాను ఏనాడూ ఆయన్ను చూడలేదని వివరణ ఇచ్చారు.

మూలనపడ్డ ట్రాక్టర్లు!

కేంద్రప్రభుత్వం మహోన్నత ఆశయంతో రాష్ట్రీయ కృషి విజ్ఞానయోజన (ఆర్‌కెవివై) పథకం ద్వారా మెట్టప్రాంత రైతాంగానికి ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు అందించింది. వీటి ద్వారా రాయితీతో దుక్కిదున్నుకోవడానికి అవకాశం కల్పించింది. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఇవి వ్యవసాయ పరపతి సంఘాల (పిఎసిఎస్) అధ్యక్షుల ఇళ్ల వద్ద వుంటున్నాయి తప్ప రైతులకు ఉపయోగపడడం లేదు. దీంతో ప్రభుత్వం కోటి రూపాయలు ఖర్చు చేసి రైతుల ప్రయోజనం చేకూర్చను ఇచ్చిన ట్రాక్టర్లు, పనిముట్లు ప్రక్కదారి పడుతున్నాయి. మెట్టప్రాంత రైతుల పొలాల్లో ఈ ట్రాక్టర్లను ఉపయోగించి రాయితీకి దున్నాల్సి వుంటుంది. కేవలం పప్పుధాన్యాలు, నూనె విత్తనాల పంటలు పండించే రైతులకే ఈ రాయితీ అందుతుంది. వారే దానికి అర్హులు. ఈ ఏడాది మే నెలలో ఐషర్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్న వ్యవసాయశాఖ జిల్లాకు 20 ట్రాక్టర్లను పంపింది. వీటిని ఉదయగిరి, కావలి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజక వర్గాల్లోని 20 పిఎసిఎస్‌లకు అప్పగించారు. నిబంధనల మేరకు ఈ సంఘాల పరిధిలోగల సభ్యులైన రైతుల జాబితా సిద్ధం చేసి వారు కోరినపుడు ట్రాక్టర్లను పంపి దుక్కి దున్నాల్సి వుంటుంది. ఇందుకోసం మండల వ్యవసాయాధికారి, సహకార సంఘ సిఇఓలతోపాటు రైతులు కలసి కమిటీగా ఏర్పడాలి. ఎకరాకు 200 రూపాయలు, డీజిల్, డ్రైవర్ వేతనాలను రైతులు భరించాల్సి వుంటుంది. వీటిని పంపిణీ చేసినప్పటికి కొన్ని నెలలుగా వ్యవసాయ పరపతి సంఘాల అధ్యక్షుల ఇళ్ల వద్ద ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ వున్నాయి తప్ప రైతులకు ఉపయోగపడడం లేదు. ట్రాక్టర్లు అవసరమైన రైతులకు తిప్పట తప్పటం లేదు.

⏭ ప్రభుత్వ పథకం మట్టిపాలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి.

రాష్ట్రంలో ప్రభుత్వం వుందా?

● కాకాణి గోవర్ధన్‌రెడ్డి సూటి ప్రశ్న!

ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రకటించిన రూపాయికిలో బియ్యం పథకంపై వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేతలు విమర్శలు గుప్పించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన పథకాలకు మసిపూసి మారేడుకాయ చేసిన చందంగా ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, 108 సేవలను నిర్వీర్యం చేస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. జగన్మోహన్‌రెడ్డిని అణగదొక్కేందుకు ప్రభుత్వ పెద్దలు పని చేస్తున్నారే తప్ప ప్రజల బాగోగులు పట్టడం లేదన్నారు. వైఎస్ఆర్ ప్రజారంజక పథకాలను నీరుగారుస్తూ మరోవైపు ధరలపెంపుతో ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. వివిధ రాష్ట్రాల్లో నిత్యావసర వస్తువులను వ్యాట్ పరిధి నుంచి తప్పిస్తే మన రాష్ట్రంలో మాత్రం వ్యాట్‌ను పెంచి వసూలు చేస్తున్నారని, వస్త్రాలపై వ్యాట్ రద్దు చేసేందుకు భారీస్థాయిలో నగదు చేతులు మారిందని సాక్షాత్తూ చేనేతజౌళిశాఖ మంత్రి శంకర్‌రావ్ ఆరోపించిన సంగతిని గుర్తు చేశారు. సకలజనుల సమ్మెపై నెల ముందుగా సమాచారం వున్నా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోతుండడంతో అంధకారం అలుముకొంటుందని ఆందోళన వ్యక్తం చేసిన కాకాణి, సమస్యలను పరిష్కరించలేని ముఖ్యమంత్రి సచివాలయానికి దొడ్డిదారిన రావడం సిగ్గు చేటన్నారు. ఈ సమావేశంలో కావలి నియోజకవర్గ నేత రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వీరి చలపతి, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర చందనానికి రక్షణేది?

కోట్లాది రూపాయల సిరుకు బయటపడేశారు

జిల్లాలో నిల్వచేసిన ఎర్ర చందనం దుంగలకు రక్షణ కరువైంది. గోడౌన్లు సరిపడా లేకపోవడం, ఆరుబయటే వుంచాల్సి రావడంతో కోట్లాదిరూపాయలు విలువైన దుంగలు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రక్షణ కరువై వున్నాయి. అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన దుంగలను ఎక్కువగా వెంకటగిరి, పొదలకూరు గోడౌన్లలో నిల్వచేస్తారు. నెల్లూరు, ఆత్మకూరు, ఉదయగిరి ప్రాంతంలో ఆరు బయటే ఎర్రచందనాన్ని నిల్వ చేస్తుండడంతో వీటి రక్షణపై నీలినీడలు కమ్ముకొంటున్నాయి. జిల్లాలో సగటున ఏటా 5 కోట్ల రూపాయల ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకొంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో కిలో ఎర్రచందనం విలువ 1500 రూపాయల పైమాట. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వున్న చందనం విలువ 180 కోట్ల రూపాయలపైనే వుంటుందని అంచనా. ఇంత విలువైన ఎర్రచందనం దుంగలకు రక్షణ కొరవడింది. సరైన రక్షణ సిబ్బంది లేకపోవడం, ఆయుధాల కొరత రక్షణపై ప్రభావాన్ని చూపుతున్నాయి. పొదలకూరు గోడౌన్లో 52.629 టన్నులు వుండగా ఆరుబయట 160 టన్నులు వుంది. వెంకటగిరి గోడౌన్లో 6.8 టన్నులు, ఆరుబయట 200 టన్నుల చందనం వుంది. ఇక నెల్లూరులో 15.559 టన్నులు, కావలిలో 29.407 టన్నులు, ఉదయగిరిలో 37.100 టన్నులు, ఆత్మకూరులో 69.935 టన్నుల చందనం ఆరుబయటే వుంటోంది. అధికారులు దుంగల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్తున్నా స్మగ్లర్లతో కొందరు సిబ్బంది లోపాయికారిగా వ్యవహరిస్తుండడంతో రక్షణ లేకుండా పోతోంది. వెంకటగిరిలో భద్రపరచిన దుంగలు దొంగతనానికి గురవ్వడం భద్రతా లోపాన్ని తెలియజెప్పింది.

మోదం - ఖేదం

జిల్లాలో చంద్రబాబు పర్యటన ఫలితం

తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన కార్యకర్తలకు ఉత్సాహాన్ని నింపగా, మరోవైపు అంతర్గత విబేధాలను, అసమ్మతిని బట్టబయలు చేసింది. పెళ్లకూరు నుంచి ముసునూరివారిపాళెం వరకు రోడ్‌షోలు, బహిరంగ సభలు నిర్వహించిన చంద్రబాబు ఆ తర్వాత రెండురోజులు నగరంలోనే వుండి కార్యకర్తలు, నేతలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల విషయమై కొమ్మి లక్ష్మయ్యనాయుడు ప్రశ్నించడం, చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. గత కొంతకాలంగా సోమిరెడ్డిపై అసంతృప్తిగా వున్న ఉదయగిరి మాజీ శాసనసభ్యుడు కంభం విజయరామిరెడ్డి మొదటిరోజు పార్టీ కార్యక్రమాలకు హాజరై ఆ తర్వాత అనారోగ్యంగా వుందంటూ మొహం చాటేశాడు. ఈ రెండు నియోజకవర్గాలలో తమను కాదని కన్నబాబు, బొల్లినేని రామారావులకు ప్రాధాన్యత కల్పిస్తున్నారనేది వీరి ఆరోపణ. మరోవైపు పనిచేయని వారిని ఉపేక్షించనంటూ హెచ్చరికలు చేసిన చంద్రబాబునాయుడు పార్టీకోసం కష్టపడి పని చేస్తున్న వారిని వెన్నుతట్టి ప్రోత్సహించడంతో పలువురిలో ఆనందం వ్యక్తం అయ్యింది. పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారిని, పార్టీ వదలి వేరే వారితో జతకట్టి తిరుగుతున్న వారిని తిరిగి పార్టీలో చేర్చుకుంటారా అని కార్యకర్తలు ప్రశ్నించినప్పుడు అలాంటిది జరగదని స్పష్టం చేశారు చంద్రబాబు. గత కొంతకాలంగా నిస్తేజంగా వున్న పార్టీ క్యాడర్‌కు మనోధైర్యాన్ని కల్పించేందుకు చంద్రబాబు తన పర్యటనను వినియోగించుకొన్నారు. 2014లో అధికారంలోకి వచ్చేది ఖాయమంటూ అందుకోసం కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. బాబు జిల్లా పర్యటనలో వుండగానే లక్ష్మయ్యనాయుడు రాజీనామా చేయడం, విజయరామరెడ్డి సమావేశానికి డుమ్మా కొట్టడం చర్చనీయాంశమైంది.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు.

చెరువుల ఆక్రమణపై విజిలెన్స్ ఆరా!

చెరువుల ఆక్రమణపై విజిలెన్స్ అధికారులు ఆరాతీస్తున్నారు. ఇటీవల కోట్ల రూపాయల విలువ చేసే చెరువు స్థలాలను రాజకీయ నేతల సహకారంతో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించడంపై ఫిర్యాదులు అందడంతో విజిలెన్స్ అధికారులు రహస్యంగా విచారణ చేస్తున్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే వివేకానందరెడ్డి భూకబ్జాదారులకు సహకారమందిస్తున్నారంటూ వైఎస్సార్ పార్టీ నాయకుడు ఆనం వెంకటరమణారెడ్డి ఇటీవల జిల్లా అధికారులను కలసి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన చెరువులను ఎలాగైనా కాపాడాలన్న వుద్దేశంతో రాష్ట్ర హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు చెప్పారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులపై పలు విధాలుగా రాజకీయ ఒత్తిళ్లు తెస్తున్నట్లు తెలుస్తుంది. జిల్లా కలెక్టర్ భూకబ్జా చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్డీఓను ఆదేశించారు.

కార్పొరేషన్‌లో

ఇంజనీర్లే బినామీ కాంట్రాక్టర్లు!

అడిగే నాథుడు లేకపోవడంతో నెల్లూరు కార్పొరేషన్‌లో అధికారులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. వీధిలైట్ల విభాగంలో పని చేసే ఓ ఇంజనీర్ తానే బినామీగా వ్యవహరిస్తూ లక్షలాది రూపాయల విద్యుత్ సామగ్రి కొనుగోలు చేస్తున్నట్లు బిల్లులు పెట్టి ప్రజాధనం లూటీ చేస్తున్నాడు.

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో అధికారపార్టీ నేతల హవా కొనసాగుతోంది. కార్పొరేషన్ పరిధిలో ఏ పని జరగాలన్నా, పనులు చేపట్టాలన్నా నేతల సిఫార్సుల మేరకే జరుగుతున్నాయి. చేసే పనులు చట్టపరంగా జరుగుతున్నాయా? లేదా అన్న విషయాన్ని కూడా పరిశీలన చేసే దిక్కు లేకుండాపోయారు. కార్పొరేషన్ అధికారులు కూడా అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి వారి అనుచరులు ఏం చెబితే అది చేసేవిధంగా తయారైపోయారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేస్తున్నారా? లేదా అని ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

వెయ్యి రూపాయల నుంచి 40లక్షల వరకు చేపట్టే ప్రతి పనిని నామినేషన్ పద్ధతితో ప్రజాప్రతినిధులు సూచించిన వ్యక్తులకు అప్పగిస్తున్నారు. అధికారులను ప్రశ్నించే వారు లేకుండా పోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో వున్న 50 డివిజన్లలో వీధిలైట్లు వెలిగించేందుకు ఏటా లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇందుకు అవసరమైన సామగ్రిని సరఫరా చేసేందుకు టెండర్ విధానాన్ని అవలంభించాలి. టెండర్ ఖరారు చేసిన తర్వాత కాంట్రాక్టర్ సామగ్రిని సరఫరా చేస్తారు. అయితే సంబంధిత విద్యుత్తు ఇంజనీర్ అన్ని విషయాల్లో బాగా ఆరితేరాడు. కార్పొరేషన్ కమిషనర్‌ను ఏదో ఒక విధంగా ఒప్పించి టెండర్ పిలవకుండానే కొటేషన్ పద్ధతితో సామగ్రిని సరఫరా చేయించుకుంటున్నాడు.

కార్పొరేషన్‌లో పనిచేసే ముగ్గురు కార్మికుల పేరున విద్యుత్ బల్బులు, వైర్లు ఇతర సామగ్రిని కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేస్తున్న సామగ్రి కూడా నాసిరకంగా వుంటుంది. వీధిలైట్లు రెండురోజులు కూడా సక్రమంగా వెలగకుండా పోతున్నాయి. కార్మికుల పేరున కొనుగోలు చేసే సామగ్రికి విద్యుత్ ఇంజినీర్ పెట్టుబడి పెడుతున్నట్లు తెలిసింది. నగరంలోని 50 డివిజన్లలో ఒకపూట రాత్రి సమయంలో పర్యటిస్తే ఎన్ని లైట్లు వెలుగుతున్నాయో అధికారులు తెలుసుకోవచ్చు. కార్పొరేషన్‌లో పనిచేసే పలువురు ఇంజనీర్లు బినామీల అవతారం ఎత్తి పనులు చేస్తూ లక్షలు గడిస్తున్నారు.



కార్పొరేషన్ తలరాత మారేదెన్నడు?

కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తే ఆదాయం తక్కువగా వుంటుందని భావించి ఇంజనీర్లే బినామీ పేర్లతో వివిధ రకాల పనులు చేస్తున్నారు. ఇటీవల కార్పొరేషన్ డిఇ ఆధ్వర్యంలో అరవిందనగర్‌లో ఒక గ్రావెల్ రోడ్డును కాంట్రాక్టర్‌తో ప్రమేయం లేకుండానే డిఇ వేయించారు. అయితే ఈ విషయం తెలుసుకొన్న మాజీ మేయర్ సంబంధిత డిఇని పిలిపించుకుని తన అనుమతి లేకుండా ఇక్కడ ఎలా గ్రావెల్‌తో రోడ్డు వేస్తావని మందలించిందట. అంతటితో ఆగకుండా రూరల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి డిఇని వెంటనే బదలీ చేయించాలని కోరినట్లు తెలిసింది.

దీంతో డిఇ సెలవుపెట్టి మరో ప్రాంతానికి బదలీ చేయించుకొనే పనిలో రాజధానిలో ప్రయత్నాలు సాగిస్తున్నారు. రూరల్ ఎమ్మెల్యేకు సమాచారం లేకుండా ఏకంగా డిఇ సొంత నిర్ణయాలు తీసుకొని రోడ్డు వేస్తున్నారంటే కార్పొరేషన్‌లో పనులు ఎలా జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. కార్పొరేషన్ ప్రత్యేకాధికారిగా వున్న అదనపు జాయింట్ కలెక్టర్ తనిఖీలకు పరిమితం కాకుండా బినామీ పేర్లతో చేస్తున్న పనులపై దృష్టిసారిస్తే మంచిది.

మారిన నిబంధనలు నిధుల్ని రక్షిస్తాయా?

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులు దుర్వినియోగం చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు పెట్టడంతోపాటు స్వాహా చేసిన నిధులు రికవరీ చేసేలా కొత్త మార్గదర్శకాలు విడుదలయ్యాయి.



నీటియాజమాన్య సంస్థ పట్టు సాధించేనా?

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులు స్వాహాచేసిన పనులపై ప్రభుత్వం ఉచ్చు బిగించింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన మార్గదర్శకాల నేపథ్యంలో అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు స్వాహాచేసిన సొమ్మును తిరిగి రాబడతారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ కావడంతో ఉపాధి హామీ పథకం అమలు చేస్తున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులు మార్గదర్శకాల అమలుకు కసరత్తు ప్రారంభించారు. జిల్లాలోని 46 మండలాల్లో ఈ పథకం గత ఐదు సంవత్సరాల నుంచి అమలు జరుగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకం అమలుకు నిధులు కేటాయిస్తున్నాయి.

గత ఐదు సంవత్సరాల నుంచి ఈ పథకంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివిధ దశల్లో నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆ శాఖ అధికారులు గుర్తించడం జరిగింది. ఇందుకు బాధ్యులైన కొందరిని ఇతర ప్రాంతాలకు బదలీచేసి చేతులు దులుపుకున్నారే తప్ప స్వాహాచేసిన నగదును తిరిగి రాబట్టలేక పోయారు. రాజకీయ నేతల సిఫార్సు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు సరైన విచారణ కూడా చేయలేకపోయారు. గత సంవత్సరం నుంచి సామాజిక తనిఖీలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. గ్రామ పంచాయితీల పరిధిలో ప్రజలందరి సమక్షంలో విడుదలచేసిన నిధులు, ఖర్చుచేసిన నిధులు, కూలీల హాజరు, నగదు చెల్లింపులపై బహిరంగ విచారణలు జరిగాయి.

బహిరంగ విచారణలో పలు మండలాల్లో అక్రమాలు వెలుగు చూశాయి. ఈ విచారణలో పాల్గొన్న కూలీలు వాస్తవాలు వెల్లడించడంతో సిబ్బంది అక్రమాలు బయటపడ్డాయి. ఉపాధి సిబ్బంది రికార్డులో నమోదు చేసిన వివరాలకు, కూలీలు చెబుతున్న వివరాలకు చాలా వ్యత్యాసం కనిపించడంతో అక్రమాలకు పాల్పడిన ఉద్యోగులపై చర్యలు తీసుకునేందుకు అవకాశం కలిగింది. ఉద్యోగులతోపాటు కొందరు అధికారులు కూడా అక్రమాలకు పాల్పడ్డారన్న అభియోగాలు వున్నాయి. అయితే అధికారులను వదిలేసి క్రిందిస్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకుంటున్నారు. ఇదే విషయాన్ని ఆ శాఖ ఉద్యోగులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రస్తుతం ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం బహిరంగ విచారణలో అక్రమాలు వెలుగుచూస్తే అందుకు బాధ్యులైన వారిపై డ్వామా అధికారులు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయిస్తారు. ప్రజలకు మరింత జవాబుదారీతనంగా వుండాలన్న సంకల్పంతో కొత్త నిబంధనలు అమల్లోకి తెచ్చారు. ఈ నిబంధనల్లో కూడా ఏదైనా లోటుపాట్లు తలెత్తితే తిరిగి మార్పులు, చేర్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుంది. జిల్లావ్యాప్తంగా వివిధ దశల్లో నిర్వహించిన సామాజిక తనిఖీల్లో దాదాపు కోటి రూపాయలకు పైగా నిధులు దుర్వినియోగం జరిగినట్లు గుర్తించారు. దుర్వినియోగం అయిన నిధులు తిరిగి రాబట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చలు జరుగుతున్నాయి.

ఎటువంటి రాజకీయ వత్తిళ్లకు లొంగకుండా అధికారులు తమ విధులు నిర్వహిస్తే ప్రజాధనం దుర్వినియోగం అయ్యే అవకాశం వుండదు. అలా కాకుండా రాజకీయ నేతల సిఫార్సులకు ఏమాత్రం అవకాశం కల్పించినా ప్రభుత్వ లక్ష్యం నెరవేరే అవకాశం వుండదు. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించినా ఏదో ఒక రూపంలో పథకాన్ని తూట్లు పొడుస్తూనే వున్నారు.



నిడిగుంటపాళెంవాసి అమెరికాలో ప్రముఖ డాక్టర్ ప్రేమసాగర్‌రెడ్డి కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి మానసపుత్రిక సరస్వతి నిధికి యిచ్చిన ఐదు లక్షల రూపాయల విరాళాన్ని అందిస్తున్న సుగుణాకర్‌రెడ్డి.



విక్రమ సింహపురి యూనివర్సిటీ తరపున ఎంపిక చేసిన కోకో జట్టుతో యూనివర్సిటీ రిజిస్ట్రార్ నారాయణరెడ్డి.

ఉత్తమ సేవలకుగాను రోటరీ ఇంటర్నేషనల్ అవార్డును రోటరీ గవర్నర్ రామలింగారెడ్డి చేతుల మీదుగా అందుకొంటున్న నెల్లూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు రాఘవేంద్రషెట్టి.

విత్తనాల కొనుగోలుకు మెలిక

గూడూరు ప్రాంతంలోని రైతాంగం విత్తనాల కోసం వ్యవసాయశాఖ కార్యాలయం చుట్టూ ప్రదక్షణాలు చేయాల్సి వస్తోంది. వరిసాగుకు విత్తనాల కోసం వచ్చే రైతులకు అధికారులు కొత్తమెలిక పెడుతుండడంతో అవస్థలు పడుతున్నారు. వ్యవసాయంలో క్రిమిసంహారక, రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా రైతులు సేంద్రియ పద్ధతులలో పంటసాగు చేసేందుకు, క్రిమిసంహారక మందులకు బదులుగా వేపాకుతో తయారుచేసిన ఆయిల్‌ను లీటరుకు 100రూపాయల సబ్సిడీతో కొనుగోలు చేస్తేనే వరి విత్తనాలు సబ్సిడీపై ఇస్తామని చెప్పడంతో రైతులు అవస్థలు పడాల్సి వస్తోంది. ఈ ఆయిల్ వాడకంపై రైతులకు అవగాహన లేక పోవడంతో విత్తనాలు మాత్రమే కావాలని అడుగుతున్నారు. దీంతో వ్యవసాయశాఖ అధికారులు ఏమి చేయాలో పాలుపోక ఆయిల్ కొంటేనే విత్తనాలు ఇమ్మని ఆదేశాలు వున్నాయని అంటుండడంతో రైతులకు ఏమీ పాలుపోని పరిస్థితి ఏదురౌతుంది.

కాణిపాకంలో ప్రమాణం చేయి!

తనను డబ్బుకు అమ్ముడు పోయానంటూ తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు విమర్శించడంపై కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. దీనిపై కాణిపాకం వరసిద్ధి వినాయక

చంద్రబాబుకు ప్రసన్న సవాల్

స్వామి దేవాలయానికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. కోవూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుపై తీవ్రంగా ధ్వజమెత్తారు. అవినీతి ఆరోపణలు చేసే అర్హత చంద్రబాబునాయుడుకు లేదన్నారు. ప్రజలు



ఆయన మాటలు నమ్మే పరిస్థితి లేదని, ఎన్ని చైతన్య యాత్రలు చేసినా ప్రజల్లో స్పందన లేదన్నారు. ధైర్యం వుంటే కాణిపాకం వచ్చి నిజాయితీ నిరూపించుకోమన్నారు. జగన్మోహన్‌రెడ్డిని విమర్శించే అర్హత చంద్రబాబుకు ఎక్కడిదని ప్రశ్నించారు. ఎంత అరచినా అధికారంలోకి రావడం చంద్రబాబుకు జరగని పని అన్నారు.

● పేదల భూములు

ప్రభుత్వ వుద్యోగి చేతుల్లో...

కలిచేడులో 56 ఎకరాలు

జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎన్ని హెచ్చరికలు చేసినా, కొందరు రెవెన్యూ అధికారుల తీరులో మార్పు రావడం లేదనేందుకు సైదాపురం గ్రామం ఉదాహరణ. ఈ ప్రాంతంలో పేదల పేరుతో మంజూరు చేసిన భూములు పెద్దల చేతుల్లో వున్నాయి. సైదాపురం, కలిచేడు గ్రామాల్లో రీసర్వే జరిపినప్పుడు భూ బకాసురుల బండారం బట్టబయలైంది. ప్రభుత్వ ఉద్యోగికి సర్వే నెంబర్ 5లో 14.10 ఎకరాలు, మరోవ్యక్తికి సర్వేనెంబర్ 7లో 16.17 ఎకరాలు, ఇంకోవ్యక్తికి సర్వేనెంబర్ 9లో 20.70 ఎకరాలు, ఓ మహిళ పేరుతో సర్వే నెంబర్ 3లో 17.90 ఎకరాలు వున్నాయి. వీరందరూ ఒకే కుటుంబానికి చెందినవారట. బినామీ పేర్లతో వున్న భూములను పట్టాలు చేయించుకొనే ప్రయత్నంలో వున్నారట. ఇటీవల జెసి సౌరభ్‌గౌర్ పలుమార్లు గ్రామసభ నిర్వహించి ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించినా కొందరు సిబ్బంది అక్రమదారులకు సహకారం అందిస్తుండడంతో అధికారుల హెచ్చరికలు బేఖాతర్ అవుతున్నాయి.

ఆర్ఎస్ఆర్ ట్రస్ట్ పుస్తకాల పంపిణీ!



సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించడంలో తనవంతు సహకారం అందిస్తామని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, కావలి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేత రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. రామిరెడ్డి సుబ్బ రామిరెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో కావలి రూరల్ మండలం కొత్తసత్రం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజసేవకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ మాజీ చైర్మన్ నగళ్ల శ్రీనివాస కిరణ్, రామ్మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, వెంకట్రామరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

భూస్వాముల కొమ్ము కాస్తే సహించను!



భూస్వాములకు కొమ్ముకాచి పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ తహశీల్దార్లను హెచ్చరించారు. ఇటీవల భూ సమస్యలపై ఆయన అధికారులతో సమీక్షించారు. తహశీల్దార్లు వుండేది పేదలను భయపెట్టి ధనవంతులకు సహకరించేందుకు కాదు, పేదల సమస్యల పరిష్కారానికి, వారికి న్యాయం చేసేందుకు అని చెప్తూ వివిధ మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అర్హులైన లబ్దిదారులకు అన్యాయం చేస్తే తీవ్ర చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఎక్కడైనా తహశీల్దార్లు అక్రమాలకు, అవకతవకలకు పాల్పడినట్లు తెలిస్తే సస్పెండ్ చేస్తామన్నారు. వెంకటాచలం మండలంలో భూసమస్య పరిష్కారానికి హామీ ఇచ్చి నెలరోజులు కావస్తున్నా ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. వాకాడు, గూడూరు, బోగోలు తదితర ప్రాంతాల్లో భూ ఆక్రమణలు అధికం అయ్యాయని వాటిని గుర్తించి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయాప్రాంతాల్లో వసతి

తహశీల్దార్లకు కలెక్టర్ హెచ్చరిక

గృహాలను తనిఖీ చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. చౌకదుకాణాలు ఖాళీగా వున్న ప్రాంతాల్లో డీలర్లను భర్తీ చేయాలని, చల్లాయానాదుల సమస్యలు పరిష్కరించాలన్నారు. విఆర్ఓలు ఏది చెబితే అది చేయడం మాని అర్హులకు న్యాయం జరిగేలా విధి నిర్వహణ చేయాలన్నారు.

కలగానే పంచాయితీ కార్యాలయాలు!

సర్వేపల్లిలో పరిస్థితిది

జిల్లాలో పంచాయితీ కార్యాలయ భవన నిర్మాణాలు కలగానే మిగిలిపోతున్నాయి. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా కార్యాలయాలను నిర్మించేందుకు నిధులు కేటాయింపు జరిగింది తప్ప నిర్మాణాలు జరగలేదు. సర్వేపల్లి నియోజకవర్గంలో 116 పంచాయితీలకు గాను 40 పంచాయితీలకు భవనాలు లేవు. వీటిలో 36 చోట్ల భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపగా 29 మంజూరయ్యాయి. ఒక్కోదానికి 10లక్షల రూపాయలు కేటాయించారు. ఇప్పటివరకు ఆరు పంచాయితీల్లో భవన నిర్మాణాలకు పునాదులు వేయగా మరికొన్నింటిని చదును చేసి వదిలేశారు. దీంతో పంచాయితీ కార్యాలయాలు లేని చోట్ల తుఫాన్ కేంద్రాలు, ఇతర భవనాల్లో గ్రామసభలు నిర్వహించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పంచాయితీలకు సొంతభవనాలు ఏర్పాటు కావడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముత్తుకూరు మండలాన్ని పరిశీలిస్తే అక్కడ 20 పంచాయితీలు వుండగా తాళ్లపూడి, పాటూరివారి కండ్రిగ, నేలటూరు, పోలంరాజుగుంట గ్రామాల్లో పంచాయితీలకు సొంతభవనాలు లేవు. ఇక్కడ భవన నిర్మాణాలకు నిధులు కేటాయించినా నేలటూరు, తాళ్లపూడిలో ప్రారంభ దశలోనే నిలిచిపోయాయి. మిగిలిన చోట్ల పనులు ప్రారంభం కాలేదు. అధికారులు స్పందించి పంచాయితీలకు సొంతభవనాలు ఏర్పాటయ్యేలా చూడాల్సి వుందని నియోజకవర్గ ప్రజలు కోరుకొంటున్నారు.



నెల్లూరు సెంట్రల్ జైలులోని ఖైదీల కుటుంబసభ్యుల ప్రయోజనార్థం హెల్త్‌కార్డులు పంపిణీ చేస్తున్న జైలు సూపరింటెండెంట్ పి.జనార్దనరెడ్డి. ప్రక్కన జైలు డాక్టర్లు సుధాకర్, కవిత, డిప్యూటీ జైలర్ పి.విజయకుమార్.

● అద్దె కొంపల్లో

ప్రభుత్వ కార్యాలయాలు!

వెంకటగిరిలో విచిత్రం

నియోజకవర్గ కేంద్రమైన వెంకటగిరి పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంతభవనాలు లేవు. కొన్నేళ్లుగా అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. పలుశాఖల ఆధ్వర్యంలో భారీగా నిధులు వివిధ పనులకు వెచ్చిస్తున్నా సొంతభవనాలను నిర్మించుకొనేందుకు నిధులు రాకపోవడం విచిత్రం. ఇరిగేషన్ డివిజన్‌లో కార్యాలయం, సబ్‌డివిజన్, ఐఇ కార్యాలయాలది ఇదే పరిస్థితి. సాంఘిక సంక్షేమశాఖ సహాయ అధికారి కార్యాలయం ఉపాధ్యాయ నగర్‌లో అద్దెభవనంలోనే వుంది. ఇందిరాక్రాంతి పథం, సంఘమిత్ర కార్యాలయం, గ్రామీణాభివృద్ధిశాఖ కార్యాలయాలది అదే బాట. బిసి బాలుర వసతి గృహానికి సొంత భవనం వున్నా అది శిథిలావస్థకు చేరుకోవడంతో అద్దె భవనంలో ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో ఏటా లక్షలాది రూపాయలతో వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నా సొంతభవనం లేదు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడం, వాటి నిర్మాణానికి అధికారులు కృషి చేయకపోవడంతో అద్దె భవనాల్లో వుంటూ వేలాదిరూపాయలు అద్దె చెల్లించాల్సి వస్తోంది.

ఆత్మకూరు టిడిపికి దిక్కెవరు?

కన్నబాబు కష్టపడాలి

మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేయడంతో ఆత్మకూరులో ఆ పార్టీకి నేత ఎవరనే దానిపై జోరుగా చర్చ జరుగుతోంది. గత కొంతకాలంగా నియోజకవర్గంలో కొమ్మికి, యువనేత గూటూరు కన్నబాబుకు మధ్య వర్గ పోరు కొనసాగుతోంది. ఇరువురూ ఎవరికి వారు తమతమ అనుచర వర్గాలతో ఆధిపత్యపోరు నడుపుతున్నారు. గత ఎన్నికలలోనూ కన్నబాబు టిక్కెట్ కోసం గట్టిగానే ప్రయత్నించారు. భారీగానే ఖర్చు చేశారు. ఇరువురు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో తెలుగుదేశం పార్టీలో అభిమానులు, కార్యకర్తలు ఎటు వెళ్లాలో తెలియక పార్టీ కార్యకలాపాలు కొంతమేర స్తబ్దుగా సాగాయి. ఈ పరిస్థితుల్లో కొమ్మి పార్టీకి రాజీనామా చేయడంతో కన్నబాబుకు లైన్ క్లియర్ అయినట్లు ఆయన అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కొమ్మి రాజకీయ భవిష్యత్ ఎలా వుంటుందనే దానిపై చర్చ జరుగుతోంది. గతంలోనూ కొమ్మి లక్ష్మయ్యనాయుడు రెండుసార్లు టిడిపిని వదిలి పెట్టారు. ఆ సమయంలో టిడిపిక్యాడర్ అంతా కొమ్మివైపే వుండింది. ప్రస్తుతం పార్టీ కార్యకర్తలు కొమ్మివెంట నడుస్తారా? కన్నబాబు పక్షం చేరుతారా అనేది తేలాల్సి వుంది. మొత్తం మీద కొమ్మి రాజీనామా వ్యవహారం టిడిపిలోని వర్గ పోరును బట్టబయలు చేసింది.

మత్స్యసంపద పెంపుదలకు కృషి!

మత్స్యశాఖ జెడి హామీ

మత్స్యసంపదను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆ శాఖ ఇన్‌చార్జ్ జాయింట్ డైరెక్టర్ గణేష్‌బాబు తెలిపారు. కోవూరు, బుచ్చి మండలాల్లోని వివిధ ప్రాంతాలలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ 2011-12 సంవత్సరానికిగాను జాతీయ మత్స్యసంపద అభివృద్ధి పథకం క్రింద చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గుమళ్ల దిబ్బ, బుచ్చి తదితర ప్రాంతాలలో చేపల గుంటలను లీజుకు తీసుకొని వాటిలో రెండు నెలలపాటు పిల్లలను పెంచిన అనంతరం సోమశిల, కనిగిరి రిజర్వాయర్, దువ్వూరు, సర్వేపల్లి ట్యాంకులలో చేపపిల్లలను వదలుతామన్నారు. రాష్ట్రంలో 1.48 కోట్ల చేప పిల్లలు పంపిణీకి సిద్ధంగా వున్నాయన్నారు. ఇందులో బొచ్చె, గెండి తదితర రకాలు వున్నట్లు చెప్పారు. లీజుకు తీసుకున్న రొయ్యల చెరువులకు ఎకరానికి 2నెలలకు 8వేల రూపాయలు లీజు ఇవ్వడం జరుగుతుందన్నారు. కైకలూరు చేప పిల్లల కేంద్రం నుంచి కోవూరుకు 59లక్షల పిల్లలను తీసుకొని వచ్చారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా 42 మినీలారీల్లో వచ్చిన వాటిలో చేప పిల్లలకు తగిన ఆక్సిజన్ అందేలా చూడక పోవడంతో షుమారు 6లక్షల విలువ చేసే చేపపిల్లలు మృతి చెందాయి. ఈ విషయమై సమాధానం చెప్పే మత్స్యశాఖాధికారి లేడు.

తగాదా... సర్దుబాటు!

● కలువాయి ఎంఇఓ తీరిది

కలువాయి మండల విద్యాశాఖాధికారి బాలకృష్ణారెడ్డి వ్యవహారశైలిని నిరసిస్తూ ఉపాధ్యాయులు ధర్నాకు దిగారు. ఆయనకు నోటి దురుసు ఎక్కువ. టీచర్లపై నోరు పారేసుకోవడం అలవాటు. పలుమార్లు ఎంఇఓ వ్యవహారశైలి వివాదాస్పదమైంది. తాజాగా పిఆర్‌టియు మండల కార్యదర్శి చల్లా చంద్రశేఖర్‌రెడ్డి ఉపాధ్యాయుల సమస్యలపై ఎంఇఓను కలవగా ఆయన గెటవుట్ అనడంతో ఆగ్రహించిన టీచర్లు ఏకంగా ఎంఇఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఉపాధ్యాయులు పెండింగ్ సమస్యలను ప్రస్తావిస్తే లెక్కలేనితనంగా మాట్లాడుతూ అగౌరపరుస్తున్నాడని విమర్శించారు. పనిలో పనిగా మండల విద్యాధికారి బాలకృష్ణారెడ్డి అవినీతి బాగోతాన్ని కరపత్రాల రూపంలో పంపిణీ చేశారు. వివాదం ముదిరి అక్రమాలు బట్టబయలు అవుతున్నాయని తెలుసుకొన్న ఎంఇఓ చివరకు మధ్యవర్తి సహాయంతో భంగపడ్డ ఉపాధ్యాయుడికి క్షమాపణ చెప్పేందుకు అంగీకరించడం, ఉపాధ్యాయ నాయకుల సమక్షంలో మన్నించమని వేడుకోవడంతో నాయకులు ధర్నా విరమించారు. ఉపాధ్యాయుడిని తిట్టినందుకు ధర్నాకు దిగి సారీ చెప్పగానే విరమించుకోవడంపై ఉపాధ్యాయనాయకులపైనా విమర్శలు వస్తున్నాయి.



ఎంఇఓ వైఖరిని నిరసిస్తూ టీచర్ల ధర్నా.



శ్రీ మల్లిఖార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానము

జొన్నవాడక్షేత్రము, బుచ్చిరెడ్డిపాళెం మండలం, SPSR నెల్లూరుజిల్లా.

ఫోన్ : 08622- 210566, 94910 00734

తేది 28-09-2011 బుధవారం నుండి తేది 06-10-2011 గురువారం వరకు

తేది 28-09-2011 బుధవారం "కలశస్థాపన"; 29-09-2011 గురువారం "త్రిపురాంబిక అలంకారం"; 30-09-2011 శుక్రవారం "రక్తబీజవధ అలంకారం"; 01-10-2011 శనివారం "మధుకైటభ అలంకారం"; 02-10-2011 ఆదివారం "భండాసురవధ అలంకారం"; 03-10-2011 సోమవారం "సరస్వతీ అలంకారం"; 04-10-2011 మంగళవారం దుర్గాష్టమి, దుర్గా అలంకారం; 05-10-2011 బుధవారం మహర్నవమి, మహిషాసుర మర్ధని అలంకారం; 06-10-2011 గురువారం విజయదశమి, శమిపూజ, అశ్వవాహనం గ్రామోత్సవము. రాత్రి ఏకాంతసేవ.

పై తేదీలలో జొన్నవాడ క్షేత్రంలో వెలసి భక్తులకు ఇలవేల్పు ఆరాధ్యదైవమైన శ్రీ మల్లిఖార్జునస్వామి కామాక్షితాయి వార్లకు శరన్నవరాత్రి మహోత్సవములు అతివైభముగా జరుగును. కావున భగవద్బంధువులెల్లరూ జొన్నవాడ క్షేత్రమునకు విచ్చేసి శ్రీవార్లను దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీవార్ల కృపకు పాత్రులు కాగోరుచున్నాము.

భగవత్ సేవలో... వేగూరు రవీంద్రరెడ్డి, సహాయకమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి



మహాఘనమైన శరన్నవరాత్రులు!

దేశసంస్కృతి సాంప్రదాయాలలో ఎన్నో పండుగలు, పర్వదినాలు వున్నాయి. ఒక్కో మతస్తులు వారి వారి పండుగలను ఘనంగా జరుపుకొంటారు. సంతోషంతోపాటు, పవిత్రతను పండుగలు కల్పిస్తాయి. నైతిక బలాన్ని పెంపొందిస్తాయి. ప్రతి పండుగకు ఒక విశిష్టత వుంది. ఇది ఒక్కోసారి వాతావరణ సంబంధంగా, మరోసారి మత సంబంధంగా వుంటుంది. ఈ పండుగలు కొన్ని ప్రాంతాలలో సంక్రాంతితో ప్రారంభం అయితే, మరికొన్ని చోట్ల ఉగాదితో ప్రారంభమవుతాయి. వినాయక చవితి తర్వాత దేశమంతటా ఏకకాలంలో జరుపుకొనే పండుగ దసరా. దసరా ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు జరుగుతాయి. దసరా అన్న శబ్దం దశవిధ పాపహారం యొక్క సంక్షిప్త రూపం. పదిరకాలైన పాపాలను హరించేదిగా చెప్తారు. అశ్వీయుజ మాసంలో శుద్ధపాడ్యమి మొదలు దశమి వరకు దసరా ఉత్సవాలు జరుపుతారు. తొమ్మిది రోజులపాటు చేస్తారు కాబట్టి, దేవిపూజ ముఖ్యమైనది కనుక వీటికి శరన్నవరాత్రులని పేరు.

దసరా పండుగను కొన్ని ప్రాంతాలలో రామయణం కాలం నాటి కథ ఆధారంగా, మరికొన్ని ప్రాంతాలలో మహాభారతం కథ ఆధారంగా జరుపుతారు. శ్రీరాముడు రావణ సంహారం చేసే ముందు సముద్రం ఒడ్డున తొమ్మిదిరోజులు శక్తిపూజ చేయడం వలన దశకంఠుడైన రావణుడిని సంహరించగలిగాడని అందుకు విజయోత్సవంగా దసరా ఉత్సవాలు ఆలంబనగా చెప్తారు. అర్జునుడు శమీ పూజ చేసి విజయదశమినాడు జైత్రయాత్రకు బయలుదేరి విజయం సాధించడం ప్రాతిపదికగా దసరా ఉత్సవాలను జరుపుకొంటారు. ఈ రెండు పద్ధతులకు మూలం బీజశక్తి. ఆ శక్తి కాళీ మాతగా, చాముండేశ్వరిగా, భువనేశ్వరిగా, మహిషాసుర మర్ధనిగా పలు రూపాలలో పూజింపబడుతుంది. తొమ్మిది రోజులపాటు దేవి నవరాత్రులని, పదవరోజు విజయదశమిని కలసి దసరా అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే ఈ పండుగ మొదటి మూడు రోజులు పార్వతిదేవిని, తర్వాతి మూడురోజులు లక్ష్మీదేవిని, చివరి మూడురోజులు సరస్వతిని పూజిస్తారు. ఈ ఉత్సవాల చివరి మూడు రోజులైన దుర్గాష్టమి, మహార్నవమి, విజయదశమి ప్రధానమైనవి. విద్యార్థులు పుస్తకాలను, శ్రామికులు పనిముట్లను, వాహనాలను పూజచేసి అమ్మవారి కృపకు పాత్రులవుతారు.



షుగర్ వ్యాధిగ్రస్తులకు
సంజీవని జెరిటిన్-డి

ట్రంకురోడ్డు



శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానము

తూర్పుకనుపూరు గ్రామం, చిల్లకూరు మండలం,
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

7వ వార్షిక శరన్నవ రాత్రి మహోత్సవ ఆహ్వానము

తేది 28-09-2011 బుధవారం నుండి తేది 06-10-2011 గురువారం వరకు

28-09-2011 బుధవారం రాత్రి 7-30 గం॥	శ్రీ రాజరాజేశ్వరి అలంకారము
29-09-2011 గురువారం రాత్రి 7-30 గం॥	శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారము
30-09-2011 శుక్రవారం రాత్రి 7-30 గం॥	శ్రీ గాయత్రీదేవి అలంకారము
01-10-2011 శనివారం ఉ॥ 11-00 గం॥	శ్రీ మోహినీ అలంకారము
రాత్రి 7-30 గం॥	శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారము
02-10-2011 ఆదివారం రాత్రి 7-30 గం॥	శ్రీ కాళికాదేవి అలంకారము
03-10-2011 సోమవారం రాత్రి 7-30 గం॥	శ్రీ సరస్వతీదేవి అలంకారము
04-10-2011 మంగళవారం రాత్రి 7-30 గం॥	శ్రీ దుర్గాదేవి అలంకారము
05-10-2011 బుధవారం రాత్రి 7-30 గం॥	శ్రీ మహిషాసురమర్ధని అలంకారము
06-10-2011 గురువారం	విజయదశమి
రాత్రి 7-30 గం॥	శ్రీ మహాత్రిపుర సుందరీదేవి అలంకారము
శ్రీ అమ్మవారి పూలంగిసేవ, సాయంత్రం	గ్రామోత్సవం పిదప కార్యక్రమాలు గలవు.

ప్రతి శుక్రవారం రూ॥116/- చెల్లించి, మొక్కుబడిగా సమర్పించిన చీరను అమ్మవారికి అలంకరించబడును.

అత్యంత వైభవముగా జరుగు ఈ ఉత్సవములలో భక్తులెల్లరూ విచ్చేసి అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించ ప్రార్థన.



శ్రీ వేమారెడ్డి మురళీమోహన్‌రెడ్డి
ఛైర్మన్

ధర్మ కర్తల మండలి

ఆవుల వెంకటేశ్వర్లు
కార్యనిర్వహణాధికారి




అన్నమయ్యలా... జెసి!

తన దురదృష్టానికి జాయింట్ కలెక్టర్ సారభ్‌గౌర్ తనను తాను నిందించుకొంటున్నారు. ఏడు కొండల స్వామి వీరభక్తుడు అన్నమయ్యలా హైదరాబాద్‌లోని సాధారణ పరిపాలనా విభాగం ఉన్నతాధికారులను లోలోన శపిస్తున్నాడు. పదిరోజుల క్రితం ఆయన్ను తిరుమల తిరుపతి దేవస్థానం జాయింట్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌గా బదలీ చేశారు. శుక్రవారం పూట బాధ్యతలు స్వీకరించను తలారా స్నానం చేసి పీతాంబరాలు ధరించి కారులో తిరుమల బయలు దేరారు. మార్గ మధ్యమంలో హైదరాబాద్ నుంచి ఫోన్‌లో సాధారణ పరిపాలనా విభాగం అధికారులు వెనక్కు రమ్మన్నారు. ఆ తర్వాత జెఇఓగా వెంకట్రామిరెడ్డిని సాధారణ పరిపాలనా విభాగం అధికారులు నియమించారు. వెంకన్న సేవాభాగ్యం హర్యానా వాసి కావడం వల్ల రాకపోవడంతో ఆయన తాను దురదృష్టవంతుడనని ఆత్మీయుల దగ్గర వాపోతున్నారు. అయినా వెంకటేశ్వర స్వామి సేవకు ఆ రాష్ట్రవాసి, పరరాష్ట్ర వాసి అని తేడా ఏమిటి స్వామి?




దటీజ్ వివేకా!

తిరిగే కాలు... తిట్టేనోరు వూరకుండదు. మోకాలికి ఆపరేషన్ చేయించుకొన్న వివేకా కొన్నాళ్లు కనిపించడని ప్రత్యర్థులు జోకులు వేసుకొన్నారు. కాని ఆపరేషన్ ఆనవాళ్లు కనపడకుండా 23తేది హైదరాబాద్‌లో, 24తేది నెల్లూరులో విలేకరులతో ఆయన తెలంగాణా సమస్యపై మాట్లాడారు. ఆరు నూరైనా రాష్ట్రం విడిపోదని, ఎంతగా సమ్మె చేసినా జనం మద్దతు లేదని తేల్చి పారేశారాయన.




కొమ్మినా... మజాకానా?

ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు జిల్లాలోని రాజకీయనాయకుల్లో చాలా దురుసుగా ప్రవర్తించే నాయకుడు. ఆయన చేత చిక్కని అధికారులు, పోలీసులు, స్వపక్ష, విపక్ష నాయకులు లేరు. అనారోగ్యం కారణంగా ఆవేశానికి దూరంగా వుంటూ ఎసి స్టేడియంలో స్పీడ్ వాకింగ్‌లో కనపడే కొమ్మిని కెలికి చంద్రబాబు తిట్లుతిన్నారు. ఆత్మకూరు నియోజక వర్గ ఇన్‌చార్జిగా తానున్నా ముగ్గురు సమన్వయ సభ్యులను నియమించిన బాబును లక్ష్మయ్య పార్టీ సమీక్షా సమావేశంలో కడిగిపారేశారు. నేను పార్టీలో నీకు సమకాలీకుడినే... అదృష్టం కలసి వచ్చి నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు. రాజకీయాల్లోకి వచ్చి నేను సర్వం కోల్పోయి.. బాడుగింట్లో వున్నా. ప్రజాసేవ, ప్రత్యేక గౌరవం కోసం రాజకీయాల్లోకి వచ్చి పైసా సంపాదించని నాకు నువ్వు నీతులు చెబుతావా అనేసరికి చంద్రబాబు దగ్గర సమాధానం లేదు. ఈ సమావేశం నుంచి నేరుగా తన ఇంటికి వచ్చిన కొమ్మి తెలుగుదేశం పార్టీకి రాజీనామా గీసేసి ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు ఫ్యాక్స్‌లో పంపి ఎన్నికల తర్వాత చాలా రోజులకు ట్రంకురోడ్డులో అందరి నోళ్లలో నానారు.




ఒవైసీ రాయబారంలోని 'మతలబు'

కాంగ్రెస్ అధిష్టానం మజ్లిస్‌పార్టీ నేత ఒవైసీని కెసిఆర్ వద్దకు రాయ బారిగా పంపిందా! అవుననే అంటున్నాయి టిఆర్ఎస్ వర్గాలు. తెలంగాణ రాష్ట్రం ఇవ్వాలంటే అంతకు ముందే టిఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చెయ్యాలని కాంగ్రెస్ అధిష్టానం షరతు పెడుతోంది. ఇదే విషయమై ఒవైసీ ద్వారా కెసిఆర్‌కు మరోసారి కబురుపెట్టారు. మంగళవారం నాడు ఒవైసీ హుటాహుటిన కెసిఆర్ ఇంటికి వెళ్లి గంటకుపైగా సీరియస్ చర్చలు జరిపాడు. సచార్‌కమిటీ నివేదిక – ముస్లింల సంక్షేమంపై కెసిఆర్ మద్దతు కోరడానికి వెళ్లినట్లు ఒవైసీ చెబుతున్నప్పటికీ, టిఆర్ఎస్ విలీనంపైనే ప్రధానంగా చర్చ జరిగినట్లు అభిజ్ఞ వర్గాల కథనం. అయితే అధిష్టానం షరతుకు కెసిఆర్ చిన్న సవరణ చేశాడట. ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేస్తే... ఆ తర్వాత టిఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తానన్నాడట. దీనిపై తాను ఢిల్లీ పెద్దలతో మాట్లాడాక మరోసారి కలుసుకుందామంటూ ఒవైసీ వచ్చేశాడట. మొత్తానికి కెసిఆర్ తిరకాసు ఢిల్లీ పెద్దలకు పెద్ద సమస్యే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.




ఫైళ్ల కునికిపాట్లు



తెలంగాణ ఉద్యమం కారణంగా రాష్ట్ర సచివాలయంలో ఫైళ్లు కునికి పాట్లు పడుతున్నాయి. తెలంగాణ ఉద్యోగుల సమ్మె ప్రభావం సచివాలయంపై పడింది. కార్యాలయాల్లో అటెండర్లు, డ్రైవర్లు, లిఫ్ట్ బాయ్‌ల దగ్గర నుంచి సిబ్బంది ఎవరూ హాజరు కావడం లేదు. దీంతో కొన్ని కార్యాలయాల తలుపులు తీసేవారు కూడా లేకుండా పోయారు. రాష్ట్ర ప్రభుత్వపాలనకు గుండెవంటి సచివాలయంలో ఫైళ్లు చూసే నాధుడేలేక గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. మంత్రుల్లో చాలామంది సచివాలయానికి రావడం లేదు. ఐఎఎస్‌లు వచ్చినా ఓ గంటసేపు కాలక్షేపం చేసి ఎంచక్కా చెక్కేస్తున్నారు. వ్యవసాయం, సంక్షేమ పథకాలు, విద్యుత్ వంటి అత్యంత కీలకశాఖల్లో కాగితాలు కదలటం లేదు. దీంతో పరిపాలన మూలబడింది. సాక్షాత్తూ సిఎం అంతటివాడే సచివాలయానికి రావడానికి నానా ఇబ్బందులు పడుతుంటే ఇక మేమెంత? అంటూ పలువురు మంత్రులు కాలక్షేపం చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యమ సెగ వల్ల రాష్ట్ర ఖజానా చిక్కిపోతోంది. పరిశ్రమలు, ఆర్‌టిసి, సింగరేణి, స్తబ్దుగా వుండటంతో వచ్చే బడ్జెట్‌పై దీని ప్రభావం స్పష్టంగా కనబడవచ్చని ఆర్థికశాఖ అప్పుడే అంచనాల్లో పడింది.

రాష్ట్రీ 'రణరంగం'లో రాహుల్



రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణ కోసం జరుగుతున్న ఉద్యమం గురించి ఏఐసిసి ప్రధాన కార్యదర్శి రాహుల్‌గాంధీ ఆరాతీస్తున్నాడు. కాశ్మీర్ పర్యటనలో వున్న రాహుల్ మన రాష్ట్రానికి చెందిన కొందరు సీనియర్లకు ఫోన్ చేసి "అసలక్కడేం జరుగుతోంది" అంటూ ఆరా తీశాడట. అయితే సీమాంధ్ర సీనియర్లు ఒక రకంగా, తెలంగాణ సీనియర్లు మరొక రకంగా చెప్పడంతో రాహుల్ వాళ్లందర్ని ఢిల్లీకి వచ్చి కలుసుకోమన్నాడట. ఇప్పటికే పలువురు సీనియర్లు ఢిల్లీ విమానం కూడా ఎక్కేశారు. సోనియాగాంధీ అనారోగ్యం కారణంగా రాహుల్ ప్రత్యేకంగా రాష్ట్రంపై దృష్టి పెడుతున్నారని కాంగ్రెస్ వర్గాలంటున్నాయి.





మేషం
అశ్వని, భరణి, కృత్తిక 1 పా

శుభకార్యాలలో పాలుపంచుకొంటారు. కుటుంబసభ్యులతో వుంటూ వచ్చిన సమస్యలు అవగాహనా లోపం తొలగిపోతుంది. అప్పులు తీర్చడానికై నూతన ప్రణాళికలు సిద్ధం చేస్తారు. ఎదురుచూసిన మార్పులు నెరవేరుతాయి. కోర్టు వ్యవహారాలలో ఇబ్బందులుండవచ్చు. మిత్రులతో సమాగమం తద్వారా అనుకొన్నవి సాధిస్తారు. ధనాదాయం తృప్తికరంగా వుంటుంది. బంధువుల మూలంగా చిరు ఖర్చులు.



వృషభం
కృత్తిక 2,3,4 పా. రోహిణి, మృగశిర 1,2 పా

శుభపరంపరలనందుకొనే సమయం. వినోదాలలో కాలక్షేపం చేస్తారు. సంతాన మూలకంగా ఖర్చులు. నూతన వ్యక్తులతో పరిచయమేర్పడుతుంది. తోటివారితో అభిప్రాయభేదాలు తొలగుతాయి. అప్పులు తీరుస్తారు. విరోధాలు పాటించేవారిపై మీదే పై చేయి. సుఖసంతోషాలతో కాలక్షేపం చేస్తారు. సంతానమూలంగా ఆదాయావకాశాలు. భూగృహసంబంధమైన చర్చల్లో పాల్గొంటారు.



మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్ర,పునర్వసు,1,2,3 పా

గడచిన రోజుల్లో వేసిన ప్రణాళికలు ఫలవంతమయ్యే సమయం. పుణ్య కార్యాల వైపు మనస్సు పోనిస్తారు. వివాహాది శుభకార్యాలు నిశ్చయమవుతాయి. వారసత్వపు ఆస్తులు కలసి వస్తాయి. సంతాన కారణంగా మనశ్శాంతి తక్కువ. భగవదారాధన వైపు మనసు పోనిస్తారు. పురోభివృద్ధికి సహాయ సహకారాలందించే వారితో మైత్రి ఏర్పడుతుంది. వ్యాపార విస్తరణకు నూతన ప్రయత్నాలు చేస్తారు.



కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

ప్రోత్సాహకరమైన సమయం. సమాజ కార్యక్రమాలలో పాల్గొంటారు. గౌరవమర్యాదలు చక్కగా లభిస్తాయి. సోదరుల తోడ్పాటు చక్కగా వుంటుంది. వృత్తి వ్యాపారాలలో పురోభివృద్ధి చక్కగా వుంటుంది. చిన్న చిన్న విరోధాలు మనశ్శాంతిని చెడగొడతాయి. వృథా వాదాలకు దిగవద్దు. ఇంటి రిపేర్లు, లేదా అలంకరణలకు గాను ఖర్చులు. ఎవ్వరితోను విరోధాలు పాటించవద్దు.



సింహం
మఖ, పుబ్బ ఉత్తర 1 పా

వ్యాపారవృద్ధి. ధనలాభం. బంధుమిత్ర సమాగమం. స్థిరాస్తివ్యవహారాలు లాభకరంగా ముగుస్తాయి. జీవశక్తి పెరిగి ఉత్సాహంగా అన్ని పనులు సాధించుకొంటారు. నూతన వస్త్రాభరణాలు చేరుతాయి. వృత్తిలో అనుకూలం. ఆకస్మిక ధనలాభాలు. ప్రియ వార్తాశ్రవణం. కుటుంబంలో మీ పలుకుబడి పెరుగుతుంది. నూతన వస్త్రాదులు ధరించి ఎంతో సంతోషంగా కానవస్తారు.



కన్య
ఉత్తర 2,3,4పా, హస్త, చిత్తా 1, 2 పా

మృదువైన మాటలతో పనులు సాధించుకొనవలసి వస్తుంది. ఆవేశం పనికి రాదు. ఆడంబరాల కోసం దుబారా ఖర్చు చేస్తారు. బంధుమిత్ర సమాగమం తృప్తినిస్తుంది. ధార్మిక చింతన ఆత్మ తృప్తి వుంటుంది. నిరీక్షణ చేస్తూ వుండిన వ్యక్తుల్ని కలుసుకొంటారు. దైవారాధన, పుణ్యక్షేత్రాటన వైపు మనసు పోనిస్తారు. చేతిలో చిల్లి గవ్వ నిలవదు. వచ్చినది వచ్చినట్లుగానే ఖర్చు అవుతుంది.

వారఫలాలు

తేది 01-10-2011 నుండి 07-10-2011 వరకు కన్యల్లో రవి, బుధ, శుక్ర, శనులు; మేషంలో గురువు; కర్కాటకంలో కుజుడు; వృషభంలో కేతువు; వృశ్చికంలో రాహువు; వృశ్చిక, ధనుర్మకరాల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

2 తేది గాంధీ జయంతి. 4 తేది దుర్గాష్టమి.
5 తేది మహర్ణవమి. 6 తేది విజయదశమి.

శుభ ముహూర్తాలు

1, 3, 5, 6 తేదీలలో మిథున లగ్నాన
రా.11.00 నుండి 01.00 గంటల వరకు.
1, 3, 5, 6 తేదీలలో సింహ లగ్నాన
తె.03.30 నుండి 05.00 గంటల వరకు.
2, 6, 7తేదీలలో తులా లగ్నాన
ఉ.08.00 నుండి 10.00 గంట వరకు.
7తేది మేష లగ్నాన రా.07.00 నుండి
08.00 గంటల వరకు
సాధారణ శుభముహూర్తాలున్నాయి.

సెప్టెంబర్ తిథులు

ఆశ్వయుజ శుద్ధ

1	శని	చవితి	ఉ 08.06	గం.ల.వ
		పంచమి	తె 05.47	గం.ల.వ
2	ఆది	షష్ఠి	తె 03.56	గం.ల.వ
3	సోమ	సప్తమి	రా 02.22	గం.ల.వ
4	మంగళ	అష్టమి	రా 01.24	గం.ల.వ
5	బుధ	నవమి	రా 12.29	గం.ల.వ
6	గురు	దశమి	రా 12.16	గం.ల.వ
7	శుక్ర	ఏకాదశి	రా 12.31	గం.ల.వ

పి.ఎం.గోపాలాచారి
16/1020, పొగతోట, నెల్లూరు – 1.
E-mail:maripmgg@yahoo.com



తుల
చిత్తా 3,4 పా, స్వాతి, విశాఖ 1,2,3 పా

మనశ్చింత. పనుల్లో ఆటంకం. పరిచితులకోసం ధనం, కాలం వెచ్చించవలసి వస్తుంది. విశ్రాంతి తక్కువ. నష్టాల నెదుర్కొంటారు. బాధ్యతల్లో జాగ్రత్త అవసరం. అధికారుల నుండి సాయమందుతుంది. ఇంటి అవసరాలకోసం శ్రమ పడతారు. ధనవిషయం ఒక మోస్తరుగా వుంటుంది. ఇల్లుమార్పిడి, స్థలమార్పిడుల గురించి చింతిస్తారు. ఇంటికి సంబంధించి దుబారా ఖర్చు చేస్తారు.



వృశ్చికం
విశాఖ 4 పా, అనూరాధ, జేష్ఠ

గృహవసతుల్ని పెంచుకోవడానికి నిర్ణయాలు తీసుకొంటారు. సంతానం తమ సామర్థ్యంతో సాధించిన వాటికి మిక్కిలిగా ఆనందిస్తారు. ప్రయాణాలు సత్ఫలితాల్నిస్తాయి. వ్యాపారులకు శ్రమ. విందు వినోదాలలో ముఖ్యపాత్ర వహిస్తారు. చాలకాలంగా ప్రయత్నిస్తూ వచ్చిన పనులు ఫలోన్ముఖమవుతాయి. పురప్రముఖుల పరిచయం ఆనందాన్నిస్తుంది. మనశ్చాంచల్యం. విశ్రాంతి తక్కువ.



ధనుస్సు
మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా

ఇంటిలో ఆనందదాయకమైన పరిస్థితులు చోటు చేసుకొంటాయి. ఆర్థికవృద్ధికి, పొదుపుకు సంబంధించి చేసే పనులు ఫలవంతమవుతాయి. వృత్తి వ్యాపారరీత్యా కొత్త ఒప్పందాలు చేసుకొంటారు. ప్రభుత్వం నుండి ఆదాయావకాశాలు. ఆరోగ్య విషయాలు అనుకూలం. మంచి యోగ్యమైన సంపాదన. ఆటంకాలతో అడ్డుపడి ఆగిపోయిన ఒప్పందాలపై మళ్లీ చర్చలు కొనసాగి మేలు జరుగుతుంది.



మకరం
ఉత్తరాషాఢ 2, 3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా

వివాహాదులు నిశ్చయమవుతాయి. అనుకొన్నవి సాధించుకొంటారు. ఆదాయం ఖర్చు సమంగా వుంటుంది. వృత్తిలో పోటీలుంటాయి. అయినా చక్కగా ఎదుర్కొంటారు. ఆగిపోయిన పనులు ఊపందుకొంటాయి. బంధుమిత్రుల సమాగమం సుఖసంతోషాల నిస్తుంది. శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుంది. గొప్పవారి వద్ద మీ సామర్థ్యాన్ని ప్రకటించి సన్మానింపబడతారు. వ్యాపారవృద్ధికై అప్పులు చేస్తారు.



కుంభం
ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వ భాద్ర 1,2,3 పా

శుభకార్యాలకై ఖర్చులు చేస్తారు. ఇరుగుపొరుగువారిని అనుసరించిపోవడం మంచిది. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని పరిస్థితి ఏర్పడవచ్చు. భగవంతుని ధ్యానానికి కొంతకాలం వెచ్చించాలి. విజయవంతంగా పనులు సాగుతాయి. అధికారుల నుండి కొంత ఆదరణ. అప్పులు తీరుస్తారు. అందరిని అనుసరించిపోతే తప్పక లాభార్జన వుంటుంది. సంభాషణల్లో తొందరపాటు వద్దు.



మీనం
పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి

భాగస్వాముల ద్వారా లాభాలు. మానసిక ప్రశాంతత. వ్యాపార వృద్ధి. పోటీలను చక్కగా ఎదుర్కొంటారు. ఉద్యోగాలలో లాభాలు. సమాజంలో గౌరవమర్యాదలు పెరుగుతాయి. ఆరోగ్యభంగం తొలగి ఉత్సాహంగా కానవస్తారు. అన్ని ప్రయత్నాలు సత్ఫలితాల్నిస్తాయి. సమాజంలో కొత్త వారితో పరిచయాలు ఏర్పడుతాయి. మిత్రులు సాయమందించడానికి ముందుకు వస్తారు.

నైరుతి అగాధం అనారోగ్యం!

షేక్ అసిఫాబేగం *హైదరాబాద్*

** మూలల్లో మీరు 'సెప్టిక్‌ట్యాంకు' అంగీకరించరు. పూర్వకాల శాస్త్రాలలో వీటి ప్రస్తావన వుందా?*

చాలా మంచి ప్రశ్న. ఈ అంశం పూర్వశాస్త్ర గ్రంథాలలో లేదు. అయితే మూలల్లో గుంతలు వుండకూడదు. ఉంటే భయంకరమైన పరిస్థితులుంటాయన్నది శాస్త్రం. ఉదాహరణకు నైరుతి అగాధం అనారోగ్యం, మృత్యువు.

నీలి పవన్‌కుమార్ *బెంగుళూరు*

** తూర్పు ఆగ్నేయంలో షాపు ఉన్నది. అందువల్ల ఉత్తర వాయువ్యంలో మెట్లు కట్టాము.*

తూర్పు ఆగ్నేయం మూత అయింది. స్త్రీ వ్యాధులు, ఒత్తిళ్లు, మగపిల్లలపై ప్రభావాలు వుంటాయి. ఉత్తరం వాయువ్యం మెట్లు ఆగ్నేయ గదిని నిర్మూలించి, అక్కడ నిర్మింపజేయండి. పరిస్థితులు సర్దుకుంటాయి.

జరీనా పటేల్ *హైదరాబాద్*

** తూర్పు ఈశాన్యం వీధి తగులుతున్నది. పరిస్థితులేవీ బాగోలేవు.*

తూర్పు వీధి గోడకు తగిలి, ఉత్తర వీధి రైల్వే ట్రాక్‌కు తగిలి ఆగిపోతున్నది. అందువల్ల ఈశాన్యం చూపు మంచి ప్రభావాలేమీ మీకు దక్కవు. పైగా 'దృష్టివేధ' దోషం మీ గృహానికి కలుగుతున్నది. అందువల్ల పిల్లలకు సమస్యలు ఎదురవుతున్నాయి.

పి.ఫణికుమార్‌రెడ్డి *నెల్లూరు*

** తూర్పు ఆగ్నేయం వీధి అపార్టుమెంటుకు తగులుతున్నది. క్రింద గృహాలు లేకుండా కారు పార్కింగ్ వుండడం వల్ల దోషం లేదని ఓనర్లు చెబుతున్నారు.*

తూర్పు ఆగ్నేయం వీధిపోటు స్థలానికి, నిర్మాణానికి తగులుతున్నది. నిర్మాణం తర్వాత పార్టనర్ల స్త్రీలు సమస్యలనెదుర్కొంటున్నారని మీరే చెబుతున్నారు. అందువల్ల ప్లాటు కొనకపోవడమే మంచిది.

రంగనాధాచార్యులు *తిరుపతి*

** 'యంత్రం' బలవత్తర శక్తిగా మారాలంటే ఏమి చేయాలి?*

మండల పూజా(నలభై రోజులు) విధానాన్ని నిర్వర్తించి, ధూపదీప నైవేద్యాలతో శాంతింప జేయాలి. మొదటి నలభై రోజులు నిమ్మకాయలు, టెంకాయలు సమర్పించి బలివిధానం నిర్వర్తించడం వల్ల 'యంత్రం' తంత్రశక్తిగా మారుతుంది.

టి.జ్యోత్స్నారాణి *బాపట్ల*

** అమ్మాయి వివాహం ఆలస్యం అవుతోంది. వివరాలు పంపిస్తున్నాను.*

గ్రహ రాశుల్లో శత్రుగ్రహబలం అధికంగా వుంది. 'నరఘోష యంత్ర' ప్రతిష్ట ఈ శత్రు శక్తిని నిర్వీర్యం చేస్తుంది. ప్రయత్నించి చూడండి. పుష్య రాగం రత్నధారణ కుడి చిటికెన వ్రేలికి చేయించండి.

వాస్తు సందేహాలు సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
4వ వీధి, గాయత్రినగర్, ఎ.కె. నగర్ పోస్టు, నెల్లూరు-4.
ఫోన్: 2322345, సెల్: 9490125878.

డి.అన్నపూర్ణ *తోటపల్లిగూడూరు*

** మా యింటికి దక్షిణం నుంచి ఉత్తరం వెళ్లే రోడ్డు సరాసరి మా యింటి దగ్గర మలుపు తిరిగింది. ఇల్లు ఎక్కిరావడం లేదు.*

ఇంటివైపు మలుపు తిరగడం వల్ల దక్షిణం నైరుతి దోషం, ఉత్తర వాయువ్యం దోషం రెండూ మీ ఇంటిపై ప్రభావాలు చూపించి స్త్రీ ఆరోగ్య, మానసిక, ఆర్థిక సమస్యలుంటాయి. మీరు చెప్పిన సమస్యలకు కారణం ఇదే.

డాక్టర్ మైత్రేయి *చెన్నై*

** 'ఆపస్తంబుని' వివాహ ప్రహేళికలో అనేక ఛాందసాలున్నాయి. మీరేమంటారు?*

మహర్షుల అభిప్రాయాల్ని మనం ప్రశ్నించలేం. మాఘ, ఫాల్గుణ మాసాలలో వివాహానికి ఆయన అంగీకరించలేదు. చైత్ర, వైశాఖాలే ఉత్తమమని కొందరి అభిప్రాయం. ఏమైనా శుభ నక్షత్రాలను నిర్ణయించి వివాహ ముహూర్తం నిర్ణయించాలి.

షేక్ నస్రత్ బేగం *హైదరాబాద్*

** వీధి చూపులు మంచివని కదా శాస్త్రాలు చెబుతున్నాయి. మీరేమో 'దిష్టి' దోషం అంటున్నారు.*

వశిష్టవాస్తు నుంచి శ్రీకృష్ణవాస్తు వరకూ మీరు చూడండి. వీధిచూపులు ఇళ్లు, స్థలాలపై పూర్తిగా గాక, చివర్లో స్పర్శామాత్రంగా తగలాలని వుంటుంది. వీధి మొత్తమో, సగమో తగలడం 'దృష్టివేధ' కారణమవుతుంది.



సాగునీటి సలహాబోర్డు సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థికమంత్రి ఆనం రామనారాయణరెడ్డి.

సాగునీటి సలహా బోర్డు సమావేశంలో

అధికారుల దాగుడు మూతలు!

"జిల్లాలోని సోమశిల, కండలేరు ప్రాజెక్ట్‌లు, సంగం బ్యారేజి, కలిగిరి రిజర్వాయర్లలో నీటి లభ్యత ఆమోదయోగ్యంగా వుంది. అయినా వున్న నీటిని వినియోగించడంలో నీటిపారుదల శాఖాధికారులు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు."

23వ తేది జరిగిన జిల్లా సాగునీటి సలహాబోర్డు సమావేశం అసంపూర్తిగానే ముగిసింది. కలెక్టరేట్ ప్రాంగణంలోని గోల్డన్‌జూబ్లీ హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి పలువురు ఎమ్మెల్యేలు హాజరై రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేసినప్పటికి అమలు చేసే విషయంలో అధికారుల వైఖరిని సందేహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షత వహించి అధికారులను కొంత బయటపడేసే విధంగా మాట్లాడారు. నీటి పారుదల శాఖ అధికారులు సక్రమంగా పని చేయకపోవడంతో పనులు నిర్ణీత సమయానికి కాంట్రాక్టర్లు పూర్తి చేయలేకపోతున్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సాగునీటిని విడుదల చేయాలన్న లక్ష్యంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలోని సోమశిల, కండలేరు, సంగం బ్యారేజీ, కలిగిరి రిజర్వాయర్లలో నీటి లభ్యత ఆమోదయోగ్యంగా వుంది. అయితే వున్న నీటిని వినియోగించడంలో నీటిపారుదలశాఖ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని టిడిపి ఎమ్మెల్యేలు ఆరోపించారు.

గత సంవత్సరం జిల్లాలో సాగు చేయబడిన విస్తీర్ణం, విడుదల చేసిన నీటి గురించి అధికారులు చెప్పిన వివరాలు వాస్తవంగా లేవని సాక్షాత్తూ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయడం విశేషం. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత ఆయకట్టు పెరిగే అవకాశం వుంది. ప్రస్తుతం అన్ని రిజర్వాయర్లలో కలిపి మొత్తం 87.446 టి.ఎంసిల నీటి నిల్వలు వున్నాయి. ఈ ఖరీఫ్‌లో దాదాపు 5లక్షల ఎకరాల్లో వరిసాగు చేయనున్నారు.

ప్యాకేజి పనులపై చర్చ

నీటి పారుదలశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ ప్యాకేజీల క్రింద కాల్వల ఆధునీకరణ, మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి. సంవత్సరాలు గడిచినా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు పూర్తి చేయడం లేదంటూ సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యేలు బల్లి దుర్గాప్రసాద్‌రావు, బీద మస్తాన్‌రావులు మంత్రి దృష్టికి తెచ్చారు. ప్యాకేజి నెం.39 ద్వారా దువ్వూరు కాలువ, దగదర్తి – రాచర్లపాడు కాలువ, అల్లూరు ట్యాంకు సప్లై ఛానల్‌కు లైనింగ్ పూర్తి చేయడంతోపాటు 19 డెల్టా చెరువులు అభివృద్ధి చేయాల్సి వుంది. ఈ పనులను రెండు సంవత్సరాల లోపల పూర్తి చేయాలి. కాంట్రాక్టర్‌కు ఇచ్చిన గడువు ముగిసినప్పటికి కాంట్రాక్టు ఒప్పందం ఎందుకు రద్దు చేయలేదని ఎమ్మెల్యేలు ఇన్‌చార్జ్ ఎస్ఇ కోటేశ్వరరావును ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టు పనుల కోసం కోట్లరూపాయలు ప్రభుత్వం ఖర్చుచేస్తున్నా అధికారులు, కాంట్రాక్టర్ల కారణంగా పనులు జరగకపోగా, సాగునీరు అందక ఆయకట్టుదారులు తీవ్రంగా నష్టపోతున్నారు.

ఆదాల – బీద వాగ్వివాదం

సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. తొలుత ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో రైతుల కారణంగా కాలువల పనులు పూర్తి కాకుండాపోతున్నాయని ఇందుకు రైతులను ఒప్పించడంలో నేతలు విఫలం చెందారన్న భావం వచ్చే విధంగా వ్యాఖ్యానించారు. దీనికి స్పందించిన బీద మస్తాన్‌రావు తాము కూడా రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్న విషయాన్ని గుర్తించాలని సమాధానం చెప్పారు. తాను ఎవరిని కించపరిచే విధంగా మాట్లాడలేదని ఎమ్మెల్యే అపార్థం చేసుకున్నారని ఆదాల తిరిగి సమాధానం చెప్పారు. వేదికపై వున్న మంత్రి కలుగజేసుకుని ఇరువురి ఎమ్మెల్యేలకు సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్, జాయింట్ కలెక్టర్ సౌరభ్‌గౌర్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి, సాగునీటి సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

చప్పగా రైతు సదస్సులు

గందరగోళంగా మహిళా రైతు సదస్సులు!

పావలా వడ్డీ రుణాలు, బ్యాంకు లింకేజి పథకాల గూర్చి మహిళల్లో అవగాహన కల్పించను ప్రతి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళా రైతు సదస్సులు గందరగోళంగా తయారయ్యాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి మహిళా సాధికారతకు పెద్ద పీటవేస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించడంతోపాటు మహిళా సమాఖ్య భవనాలు నిర్మిస్తామని హామీలు గుప్పించారు. కొన్ని ప్రాంతాల్లో ఈ భవనాల నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం పట్ల మహిళల్లో వ్యతిరేకత రాకూడదన్న వుద్దేశంతో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. మహిళా సాధికారత గురించి వివరించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

సెప్టెంబర్ 15నుంచి 25వ తేది వరకు మహిళా రైతు సదస్సులు ఏర్పాటు చేశారు. ప్రతి మండలంలో ఈ సదస్సులు నిర్వహించి పావలా వడ్డీ రుణాలు, బ్యాంకు లింకేజీ పథకాల గురించి మహిళల్లో అవగాహన కల్పించాలన్నదే ఈ సదస్సు సంకల్పం. కొన్ని మండలాల్లో నిర్వహించిన మహిళా రైతు సదస్సులకు మహిళలు కరువయ్యారు. మహిళా రైతు సదస్సు అనే పేరు ఎందుకు ఎంచుకున్నారో అర్థం కాని పరిస్థితి. సదస్సు నిర్వహించిన అధికారులు సైతం సరైన వివరణ ఇవ్వలేక పోయారు. సాధారణంగా ప్రతి సంవత్సరం రైతు సదస్సులు ఏర్పాటు చేస్తుంటుంది ప్రభుత్వం.

వరి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వరి దిగుబడులు ఎలా పెంచాలన్న అంశాలపై వ్యవసాయశాఖ దాని సంబంధశాఖల అధికారులు గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేస్తారు. వీటికి కూడా రైతులు సక్రమంగా హాజరు కాలేని పరిస్థితి వుంటుంది. ఇటువంటి సమయంలో మహిళా రైతు సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం పేర్కొనడంతో జిల్లా అధికారులు కొంత ఇబ్బంది పడక తప్పడం లేదు. స్వయం సహాయక సంఘాల సదస్సు పేరుతో నిర్వహిస్తే బాగుండేదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. సదస్సులకు హాజరవుతున్న మహిళలు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ధ్వజమెత్తారు.

మరికొందరు మహిళలు పావలావడ్డీ ఇప్పటివరకు అందలేదని అధికారులను ప్రశ్నిస్తుండడంతో సమాధానం చెప్పి సంతృప్తి పరచలేక అధికారులు నానా అవస్థలు పడాల్సి వచ్చింది. ఇప్పటికి బ్యాంకు లింకేజీ రుణాలు పొందిన మహిళలు సకాలంలో తిరిగి రుణాలు చెల్లించి వున్నారు. వీరందరికి పావలా వడ్డీ వర్తింపచేయాల్సి వుంటుంది. నెల్లూరు నగరంలో ప్రతి డివిజన్‌లో సమావేశాలు ఏర్పాటు చేసి పావలా వడ్డీ చెక్కులు అందిస్తామని అధికారులు ప్రకటించి వున్నారు. బ్యాంకు అధికారులు మాత్రం ప్రతి నెలా 10వ తేది లోగా రుణాలు చెల్లించిన వారికి మాత్రమే పావలా వడ్డీ వర్తిస్తుందంటున్నారు.

ఇందిర క్రాంతిపథం సిబ్బంది చెబుతున్నదానికి బ్యాంకు అధికారులు చేస్తున్న ప్రకటనలకు ఏమాత్రం పొంతన వుండడం లేదు. పావలా వడ్డీ వస్తుందని ఆశించిన మహిళలు నిరాశ చెందాల్సిన పరిస్థితి కల్పించారు. కొన్ని మండలాల్లో ఎదురైన చేదు అనుభవాల్ని దృష్టిలో వుంచుకొని ఇతర మండలాల్లో నామమాత్రంగా మహిళా రైతు సదస్సులు నిర్వహించి చేతులు దులుపుకోవాల్సి వచ్చింది.



చేయాలా... వద్దా?

హీరోయిన్ శ్రియ ప్రస్తుతం పుంజుకొనే ప్రయత్నాల్లో వుంది. ఎటువైపు నుంచి ఏ అవకాశం వచ్చినా అందుకోవడానికి సిద్ధంగా వుంది. ఇటువంటి పరిస్థితుల్లో బెంగాలీ దర్శకుడు రితు పర్ణోఘోష్ శ్రియకు ఒక కథ వినిపించారు. ఈ చిత్రంలో శ్రియది వేశ్య పాత్ర. అందులోనూ ఒక సన్నివేశంలో నగ్నంగా నటించాలట. అందుకే చేయాలా? వద్దా అన్న మీమాంసలో శ్రియ వుంది. చాలామంది హీరోయిన్లను నటీమణులుగా తీర్చిదిద్దిన ఘనత రితుపర్ణోఘోష్‌ది. అయితే నగ్నంగా నటిస్తే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో అనే భయంతో శ్రియ ఏ నిర్ణయం తీసుకోలేదు.

మున్నీగా మల్లిక!

హిందీ చిత్రం దబాంగ్‌లోని మున్నీ బద్‌నామ్ హుయీ పాట వినని సినీ ప్రియులుండరు. ఎందుకంటే దబాంగ్ విజయానికి ఈ పాట ఎంతగానో ఉపయోగపడింది. ఈ పాటకు డ్యాన్స్ చేసిన మలైకా ఆరోరాకు కొత్త ఫ్యాన్స్ పుట్టుకొచ్చారు. దబాంగ్‌ను ఇప్పుడు తమిళ, తెలుగు భాషల్లో రీమేక్ చేస్తున్నారు. తమిళంలో శింబు హీరో. ఈ ఐటమ్ పాటకు ఎవరు ఆడిపాడతారనే విషయమై కొన్ని రోజులుగా చర్చ సాగుతోంది. శ్రియ, నయన తారల పేర్లు బలంగా వినిపించాయి. మొత్తం మీద తమిళ మున్నీగా మల్లికా శెరావత్‌ను ఎంపిక చేసుకొన్నట్లు సమాచారం. దశావతారం తర్వాత మల్లిక చేస్తున్న దక్షిణాది చిత్రమిదే.



సీలోని సంతోషం!

తెలుగమ్మాయి చిత్రంలో నటిస్తుండగానే హీరోయిన్ సలోనికి బాలకృష్ణ, వెంకటేష్‌ల సరసన నటించే ఛాన్స్ దక్కింది. ఈ విషయమై సలోనిని ప్రశ్నిస్తే నాకెరీర్ మలుపు తిప్పే సినిమాలు ఇవి. రెండూ వాణిజ్య విలువలున్న చిత్రాలే. అందుకు తగినట్టే నాపాత్ర తీరుతెన్నులు వుంటాయి. ఈ సినిమాల్లో గ్లామర్‌గానే కనిపిస్తాను. బాలకృష్ణ సినిమాలో అయితే నా పాత్ర పూర్తిగా మాస్ తరహాలో వుంటుంది. మరో నాయిక వున్నా తనకుండవలసిన ప్రాధాన్యం తనకుందంది. ఇప్పటి వరకు హద్దుల్లోనే నటిస్తున్నానని, టాలీవుడ్ అయినా బాలీవుడ్ అయినా తన పద్ధతిలో మార్పురాదంది.



చిరంజీవి 150వ చిత్రం

మెగాస్టార్ చిరంజీవి ఎట్టకేలకు తన 150వ చిత్రంలో నటించను ఒప్పుకొన్నారు. ఈ సినిమాకు ఆయన కుమారుడు హీరో రాంచరణ్ నిర్మాత. దర్శకుడు ఎవరు? ఎప్పుడు మొదలవు తుంది? అనేది చెప్పలేం. ఈ సినిమా విషయమై రామ్‌చరణ్ మాట్లాడుతూ కథ ఏమిటి? ఎలా వుండాలి? అనేది డాడీనే నిర్ణయిస్తారు. అది ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కావచ్చు... లేదా మరొక్కటి కావచ్చు. ఈ సినిమా గురించి అభిమానులు ఎంతగా ఆలోచిస్తున్నారో, డాడీ కూడా అంతే ఆలోచిస్తున్నారు. వాళ్లకు పూర్తి సంతృప్తినిచ్చేలా 150వ సినిమా వుంటుంది. ఈ సినిమాలో నేను నటిస్తానా? లేదా? అనేది తరువాత తెలుస్తుందన్నాడు. మొత్తం మీద చిరంజీవి 150సినిమా రేంజ్‌కి తగ్గట్టు గానే ఆ సినిమాపై ఎంత మాత్రం తక్కువ కాకుండా 150పైగా ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.





మళ్లీ తెరపై 'ఐశ్వర్య'!

అందాల నటి ఐశ్వర్యరాయ్ 'హీరోయిన్' సినిమా నుంచి బయటకురాగానే ఆమె గర్భవతి అని అందరికీ తెలిసింది. అయితే ఇకపై ఆమె సినిమాలకు దూరంగా వుంటుందా? అంటే ఇన్నాళ్లు సరైన సమాధానం రాలేదు. ఇటీవలే ఆమె వయాకామ్ 18 సంస్థ కోసం ఓ చిత్రం చేసేందుకు అంగీకారం తెలిపింది. ప్రసవానంతరం కొద్దినెలలు విరామం ఇచ్చి మేకప్ వేసుకొంటుందట. ఇటీవల ముంబాయి ప్రభాదేవిలోని వరసిద్ధి వినాయక స్వామిని తల్లిదండ్రులతోపాటు వెళ్లి ఐష్ దర్శించింది. గర్భవతిగా వున్న ఐష్ ఫోటో కోసం ఫోటోగ్రాఫర్లు ప్రయత్నించారు. అయితే ఆమె దుప్పట్టా నిండుగా కప్పుకోవడంతో ఫోటోగ్రాఫర్ల ఆశ నెరవేరలేదు.



కలిపి కొడితే దూకుడు!

✍ అల్లూరు రహీం

గత ఐదేళ్లుగా హిట్ కోసం చకోరపక్షిలా పరితపిస్తున్నాడు హీరో మహేష్‌బాబు. ఆయన్ను హీరోగా పెట్టి 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ తీసిన చిత్రమే దూకుడు. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలన్నీ శ్రీనువైట్ల నిర్వర్తించాడు. ఈ చిత్రం విడుదలకు ముందు మెదడుకు బదులు హీరో తలలో కంప్యూటర్ చిప్ అమరిస్తే అతనిలో ఆలోచనలు ఎలా వుంటాయి? రక్తం బదులు కరెంట్ ప్రవహిస్తే ఎట్లా వుంటాడు? తుఫాను లాంటి వేగం, సముద్రం అంతటి లోతుకు ప్రతీక ఈ చిత్రంలో హీరో అంటూ శ్రీనువైట్ల చెప్పారు. కానీ గతంలో వచ్చిన ఢీ, రెడీ, బొమ్మరిల్లు, పోకిరి చిత్రాల కలగలుపుగా దూకుడు వచ్చిందని సినిమా చూస్తున్న ప్రేక్షకులు గమనించేస్తారు. మహేష్‌బాబు అతడు, పోకిరి చిత్రాలకన్నా కాస్త స్పీడ్‌గా నటించడం, డైలాగులు చెప్పడం మినహా దూకుడులో పెద్ద కొత్తదనమేమీ కనిపించదు. శ్రీనువైట్ల చిత్రంలో కామెడీ కోసం పుట్టించిన పద్మశ్రీ, సింగపూర్ రాజేశ్వరరావు పాత్రల్లో బ్రహ్మానందం జీవించాడు. అదేవిధంగా వెటరన్ నటుడు వెంకట్రావ్ పాత్రలో ఎం.ఎస్.నారాయణ నటన ఇదే తరహాలో సాగుతుంది. పైపెచ్చు ఒకచోట ఆయన జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్ తేజ, బాలకృష్ణల హిట్ చిత్రాలలోని సన్నివేశాలను తాను పోషించి వారిని అనుకరించడం హాస్యమా... పరిహాసమా అర్థమే కాదు. మహానటుడు ఎన్టీఆర్ ప్రధాని అయ్యాడన్న కల్పిత ఎపిసోడ్ బాగుంది. దూకుడులో పెద్ద విషయమేదీలేకున్నా పాటలు, మాటలు చిత్రాన్ని చూసేటట్లు చేస్తాయి. దూకుడు టైటిల్ సాంగ్‌తో పాటు మార్చి ఒకటి గురువారం చరణంతోసాగే పాట బాగుంది. చుల్‌బులీ చరణంతో సాగేపాట రోబోలోని కిల్లి మంజారో పాటకు కాపీ. తింగరోడా ఐటమ్‌పాటలో పార్వతిమెల్టన్ ప్రేక్షకుల మనసు దోచలేకపోయింది. ఇటురావే చరణంతో సాగే మాస్ పాటలో హీరోయిన్ సమంత స్పీడ్‌గా డ్యాన్స్ చేయలేకపోయింది. శ్రీనువైట్ల సినిమాలో సహజంగా చివరన వుండే ఫ్యామిలీ పాట ఈ చిత్రంలో అంత బాగా కుదరలేదు. కోన వెంకట్, శ్రీనువైట్ల కలసి వ్రాసిన మాటల్లో భయానికి మీనింగు తెలియని బ్లడ్ రా నాది, మైండ్‌లో ఫిక్స్ అయితే బ్లైండ్‌గా వెళ్లిపోతాను. దమ్ముతో తప్ప దారితో పనిలేదు... మాస్‌ను బాగా ఆకర్షిస్తాయి. హీరోయిన్ సమంత ఉండాలి కాబట్టి సృష్టించిన పాత్రకానీ ఈ సినిమాకు ఆమె పెద్దగా ఉపయోగపడలేదు. ఒక చోట హీరో మహేష్‌బాబు పెదాలకు పెదాలు ఆనించి యువతలో గుబులు రేపుతుంది. ఇస్తాంబుల్ అందాలను కెమెరామెన్ గుహన్ బాగానే చూపాడు. దూకుడులో డజన్ల కొద్దీ నటులున్నారు. శ్రీనువైట్ల సినిమాలో ఇది మామూలైనా వారి పాత్రలు హీరోయిన్‌తో సహా కుదించడంతో వారుండీ ప్రయోజనం లేకపోయింది.

చిత్ర కథలోనికివెళ్తే హైదరాబాద్ మురికివాడల్లోని ప్రజలకు శంకరనారాయణ(ప్రకాష్‌రాజ్) అంటే పంచ ప్రాణాలు. వారి కోసం ఏమైనా చేసే ఆయనకు రాజకీయ నాయకులకంటే ఎక్కువ ఫాలోయింగ్ వుంటుంది. దీంతో ఆయన ప్రత్యర్థి మల్లేష్‌గౌడ్(కోట శ్రీనివాసరావు) పెళ్లికి పోతుండగా శంకర నారాయణ స్వంత మనుషులు మేకనరసింహారావు(షాయాజీషిండే), రాజేష్(సుప్రీత్)లతోపాటు అప్పుడే ఎదుగుతున్న మాఫియా లీడర్ నాయక్(సోనూసూద్)లతో యాక్సిడెంట్ చేస్తారు. అందరూ శంకర నారాయణ చనిపోయాడనుకొంటారు. వారి కుటుంబం ముంబాయి వెళ్లిపోతుంది. శంకరనారాయణ కుమారుడు అజయ్(మహేష్‌బాబు) 2006లో ఐపిఎస్ అధికారిగా ఎంపిక అవుతాడు. అతనిలో దూకుడెక్కువ. దుబాయిలో వుండే మాఫియా లీడర్ నాయక్ ఆచూకీ కోసం అతని అనుచరుల అనుపానులు తీస్తూ ఇస్తాంబుల్‌కు పోతాడు. అక్కడ ఫ్యాషన్ టెక్నాలజీ చేసిన ప్రశాంతి(సమంత) పరిచయమవుతుంది. ఇస్తాంబుల్‌లో నాయక్ తమ్ముడు బంటిని అజయ్ పట్టి ఇండియా తెస్తాడు. ఇంతలో ఓ హాస్పిటల్‌లో కోమాలో వుండే అతని తండ్రి శంకరనారాయణకు తెలివి వస్తుంది. తండ్రికి దిగ్భ్రాంతికర విషయాలు తెలిస్తే కోమాలోకి వెళ్లిపోతాడన్న డాక్టర్ల సలహాతో హైదరాబాద్‌లోని వారి పాత ఇంటికి వస్తారు. వారి ఇంటిని కొన్న ఓనర్ పద్మశ్రీ(బ్రహ్మానందం)కు రియాలిటీ షో చేస్తున్నామంటూ నమ్మించి తాను ఎమ్మెల్యేనంటూ తండ్రిని భ్రమింపజేస్తాడు. అజయ్ మరోవైపు ఒక పథకం ప్రకారం తన తండ్రిని వంచించిన విలన్ గ్యాంగులోని మల్లేష్‌గౌడ్, రాజేష్‌ను తన తండ్రి చేతులమీదుగానే చంపిస్తాడు. తమ్ముడిని వెతుక్కొంటూ ఇండియా వచ్చే నాయక్‌ను ఉచ్చులోకి లాగి మట్టుపెట్టడంతో చిత్రం ముగుస్తుంది.

చిత్ర సమీక్ష

హీరో మహేష్‌బాబు ఈ చిత్రంలో చాలా వేగంగా మాట్లాడుతుంటాడు. కానీ అది తెలంగాణ యాసలా అనిపించదు. ఈ చిత్రం కోసం ఆయన రెండేళ్లకుపైగా శ్రమించినా ప్రేక్షకులను అతడు, పోకిరిలా ఆకట్టుకోలేదనే చెప్పకతప్పదు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొమ్మి లక్ష్మయ్యనాయుడు.

బానిసత్వం భరించలేకే బయటకు...

తనను విమర్శించిన తెలుగుదేశం నేతలపై ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు అగ్గిమీద గుగ్గిలమయ్యారు. 24తేది తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నాది మ్యాచ్‌ఫిక్సింగ్‌ల చరిత్ర కాదు. పార్టీ కోసం, కార్యకర్తల కోసం పోరాడిన వ్యక్తిని. 2009 ఎన్నికల్లో నేను గెలవకూడదని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆనం రామనారాయణరెడ్డితో కుమ్మక్కయ్యారు. రాష్ట్రంలో చంద్రబాబు, జిల్లాలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిల నాయకత్వం మారితే తప్ప తెలుగుదేశంపార్టీకి భవిష్యత్తు లేదు. తెలుగుదేశంపార్టీ పగ్గాలు బాలకృష్ణ, హరికృష్ణలకు ఇస్తే ప్రయోజనముంటుంది. ఇదంతా ఎందుకు మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీద రవిచంద్ర ఓడిపోవడానికి చంద్రమోహన్‌రెడ్డినే కారకుడని లక్ష్మయ్య విమర్శించాడు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు నన్ను విమర్శించేస్థాయి లేదు. ఆయన నా దృష్టిలో ఎమ్మెల్యేనే కాదు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలవాలంటే సోమిరెడ్డిని జిల్లా పార్టీ బాధ్యతల నుంచి తప్పించాలని లేకుంటే జిల్లాలో పార్టీ ఒక్క సీటు కూడా గెలవదన్నారు. జిల్లాలో సీనియర్ నేతనైన తనను సోమిరెడ్డి పార్టీ కార్యక్రమాలకు, జిల్లా సమావేశాలకు ఆహ్వానించలేదని అయినా ఎన్నో అవమానాలు తట్టుకొని పార్టీ బద్ధుడై వుండినానని, బానిసత్వం భరించలేక బయటకు వచ్చానన్నారు.



వివరాలు చెబుతున్న వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి.

కొమ్మి – ప్రసన్న దాందూ దాందే

ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడిని పార్టీని విమర్శించిన నేపథ్యంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, కోవూరుపార్టీ ఇన్‌ఛార్జ్ ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రతి విమర్శలు చేశారు. కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ లక్ష్మయ్యనాయుడికి పార్టీలో ఎనలేని ప్రాధాన్యమిచ్చారు. ఆయనకు నోటి దురుసు ఎక్కువ. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో వెంకటగిరిలో నన్ను, సర్వేపల్లిలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఓడిస్తానని కాంగ్రెస్ నాయకుల వద్ద డబ్బు తీసుకొన్న చరిత్ర ఆయనదన్నారు. ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పుణ్యంతోనే నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మరణం తర్వాత ప్రసన్న ఎమ్మెల్యే అయ్యాడు. కమీషన్ల కక్కుర్తికి అలవాటుపడి చివరికి ఆపరేషన్ ఆకర్షలో అమ్ముడుపోయాడు. రాబోయే రోజుల్లో ప్రసన్న వార్డు సభ్యునిగా కూడా గెలవడం కష్టమన్నారు. విలేఖరుల సమావేశంలో బెజవాడ ఓబులరెడ్డి, చేజర్ల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● రాజరాజేశ్వరమ్మ

శరన్నవరాత్రులు!



రాజరాజేశ్వరమ్మ దేవస్థానం వద్ద విద్యుత్‌దీపాలంకరణ.

నెల్లూరు దర్గామిట్టలోని రాజరాజేశ్వరమ్మ దేవస్థానంలో శరన్నవ రాత్రి మహోత్సవాలు 28తేది ప్రారంభమయ్యాయి. 30తేది గాయత్రి అలంకారం, 1తేది అన్నపూర్ణ అలంకారం, 2తేది కాళికాలంకారంతో అమ్మవారు భక్తులకు కనువిందు చేస్తారు. 3తేది సరస్వతి అలంకారం, 4తేది దుర్గా, 5తేది మహిషాసురమర్థిని, 6తేది రాజరాజేశ్వరి అలంకారంలో అమ్మవారు అలరిస్తారు. 6తేది రాత్రి అమ్మవారి నగరోత్సవం జరుగుతుంది.

ప్రతిరోజు రాత్రి ఏడుగంటల నుంచి పది గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. 3వతేది సినీనటి ముంజుభార్గవి బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన, 4తేది సినీగాయకులు జి.ఆనంద్, రామకృష్ణలచే సంగీత విభావరి, 5తేది బాలగాయకులు సాయిదేవహర్ష, షణ్ముక ప్రియలతో మ్యూజికల్ నైట్ వుంటుంది. 7తేది మధ్యాహ్నం ఆల్తూరు ఆదినారాయణరెడ్డి కుటుంబీకుల నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. నెల్లూరీయులందరూ దసరా ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారిని దర్శించి దీవెనలు పొందమంటున్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రత్నం జయరామ్, ఆలయ సహాయ కమిషనర్ కోవూరు జనార్దన్‌రెడ్డి.

నేరాల నియంత్రణకు డిఎస్పీ దిశదశా నిర్దేశం!



టౌన్ డిఎస్పీ డి.నరసింహ కిషోర్.

ఇటీవల నెల్లూరు నగర డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి.నరసింహ కిషోర్ నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించారు. నగరంలో సిఐ, ట్రాఫిక్, సిసిఎస్ సిఐలతోపాటు అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలతో ఇటీవల సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇప్పటివరకు జరిగిన నేరాలు, రికవరీలు, పెండింగ్ కేసుల వివరాలు రాబట్టారు. రాత్రి వేళల్లో గస్తీని మరింతగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిఘా వుంచి సమాచారాన్ని సేకరించాలన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్లు, కళాశాలల వద్ద అనుమానితులను గుర్తించి విచారించాలన్నారు. నెల్లూరు నగరంలో ప్రతిరోజు బైక్‌లలో బయలుదేరి మహిళల మెడలో సరుడులు బహిరంగంగా లాక్కెళ్తున్న వ్యక్తులపై కూడా కొత్త డిఎస్పీ ప్రత్యేక దృష్టి సారించాల్సి వుంది.



పదవ తరగతి పరీక్షల్లో జిల్లా టాపర్లుగా నిలచిన గ్రామీణ ప్రాంత పిల్లలకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న సేవాభారతి సంస్థ నిర్వాహకుడు కె.సత్యనారాయణకు ఐదువేల రూపాయల విరాళాన్ని అందజేస్తున్న జమీన్‌రైతు సహాయ సంపాదకుడు అల్లూరు రహీం.

వీధి కొళాయిల తొలగింపు!



వీధి కొళాయిలను ఇక చూడలేం.

నెల్లూరు నగరంలో ఏర్పాటుచేసి వున్న వీధి కొళాయిలను తొలగించేందుకు మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. కార్పొరేషన్ ఆదాయాన్ని పెంపొందించుకోవాలన్న లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం వీధి కొళాయిలను తొలగించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించకపోయినా అనధికారికంగా ఉత్తర్వులు అందాయి. వీధి కొళాయిలను తొలగించి వాటికి బదులు ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇవ్వనున్నారు. కొళాయిల నిర్వహణ ఖర్చులు తగ్గించుకోవడంతోపాటు ప్రతి ఇంటికి కనెక్షన్ మంజూరు చేస్తే కార్పొరేషన్‌కు ఆదాయం సమకూరుతుందని అధికారుల అంచనా. వీధి కొళాయిలను తొలగిస్తే పేద ప్రజలు నీటి పన్ను చెల్లించి కొత్తగా కొళాయి కనెక్షన్ తీసుకోవాల్సి వుంటుంది. గతంలో సంవత్సరానికి 1200 రూపాయలు నీటి పన్నుగా వుండేది. దీనిని 2000 రూపాయలకు పెంచాలన్న ప్రతిపాదన వుంది. ఈ పన్నుతోపాటు డిపాజిట్‌గా కొంత నగదు చెల్లించాల్సిన వస్తుంది. ఇప్పటికీ వీధి కొళాయిలకు సక్రమంగా తాగునీటి సరఫరా కావడం లేదు. వీధి కొళాయిలను తొలగిస్తే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశముంది.



అమ్మ కానుకగా తెలంగాణ

మొదటి పేజీ కొరవ

వంటి వనరుల పంపిణీ, ఆస్తుల విభజన వంటి వాటిలో ఏకాభిప్రాయం కావాలి. సుదీర్ఘ కాలం చర్చలు, సంప్రదింపుల ద్వారా మాత్రమే అది సాధ్యమౌతుంది. ఆ చర్చలలో మళ్లీ ఎన్నో రకాల భావోద్రేకాలు తలెత్తే అవకాశం వుంది. వాటన్నిటినీ సానుకూలంగా, శాంతియుతంగా, ఉభయ ప్రాంతాల మధ్య ప్రజలలో విద్వేషాలు రగలకుండా పరిష్కరిస్తే తప్ప విభజన పూర్తి కాదు. అందుకు కొన్ని సంవత్సరాల వ్యవధి పట్టవచ్చు. ఒక్క రోజులో జరిగే పనులు కావవి. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మొదలు పెడుతున్నామనే ప్రకటనతో ఉద్యమానికి ముగింపు పలకాలనే ఆలోచనలో వుంది.

జనవాణి

2వ పేజీ కొరవ

రాష్ట్రానికి అవసరమైన విద్యుత్‌ను నేషనల్ గ్రిడ్, ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవ్వడం దారుణం.

పి.సుధీర్ నెల్లూరు

ట్రాఫిక్‌ను నియంత్రించలేకున్నారు!

నెల్లూరు నగరంలో ట్రాఫిక్ నడత రాను రాను అధ్వాన్నమవుతోంది. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, సాయంత్రం నాలుగున్నర నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తలపింప చేస్తున్నది. హైదరాబాద్‌లో మాదిరి గమ్యస్థానాలు చేరేందుకు ముందుగా బయలుదేరాల్సిన పరిస్థితి నెలకొనింది. ఆటోలు, బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాల్లో ఏవీ నగర రోడ్లపై సక్రమంగా నడవడం లేదు. ఎందరు ఎస్పీలు, ఎఎస్పీలు, ట్రాఫిక్ సిఐలు మారినా నెల్లూరు ట్రాఫిక్ తలరాతను మార్చలేకపోవడం బాధాకరం.

ఎం.సత్యనారాయణ నెల్లూరు

నాలుగో కృష్ణుడొస్తాడా?

16వ పేజీ కొరవ

నని ఒక వాదన. జైపాల్‌రెడ్డికి స్వేచ్ఛ ఇస్తే మాత్రం, జానారెడ్డి పేరు చెప్పబోతాడని అంచనా. జానారెడ్డి తెలంగాణ వాదులలోకెల్లా సీనియర్. చాలా కాలం మంత్రిగా పని చేసిన అనుభవం వుంది. అయితే ఆయనకు తెలంగాణ వాది అనే ముద్ర వుంది. అందువల్ల ఆంధ్ర ప్రాంతంలో ఆయన పట్ల విశ్వాసం కలిగే అవకాశాలు తక్కువ. తన ప్రాంతం పక్షపాతంతో వ్యవహరిస్తాడన్న భావన కలిగితే, ఆంధ్ర ప్రాంతంలో ప్రభుత్వం పట్ల విశ్వాసం సడలి పోతుంది. అది చాలా ప్రమాదం. అందులోనూ జానారెడ్డికి మాట స్పష్టత లేదు. ఆయన ఏమి చెప్తున్నాడో అర్థం చేసుకోవడం చాలా కష్టం. కొత్త ముఖ్యమంత్రిని పంపడం ఖచ్చితమే అయితే, శశిధర్ రెడ్డికే అవకాశాలెక్కువ అంటున్నారు పరిశీలకులు. ఈసారి నాయకత్వ నిర్ణయంలో సోనియాగాంధీ పాత్ర కంటే, రాహుల్‌గాంధీ ఆలోచనలకే ఎక్కువ ప్రాధాన్యత లభించబోతున్నది. ఆమె అనారోగ్యం రీత్యా రాహుల్‌గాంధీ తెరవెనుక చురుకైన పాత్ర పోషిస్తున్నాడు. రాష్ట్రంలో వ్యవహారాలపైన ఇప్పటికే ఆయన పలువురు కాంగ్రెస్‌వాదులతో మాట్లాడారు. మజ్లిస్ పార్టీ నేత అసదుద్దీన్ ఒవైసీని ప్రతిపక్ష నేతల వద్దకు రాయబారం పంపాలన్న నిర్ణయం కూడా రాహుల్ గాంధీదే అని చెప్తున్నారు. అసదుద్దీన్ ఇప్పటికే చంద్రబాబు నాయుడు, కెసిఆర్ వంటి నేతలతో లోతుగా చర్చలు జరిపి, రాహుల్‌కు నివేదిక ఇచ్చాడు. ఒకటి రెండు వారాలలోనే కొత్త ముఖ్యమంత్రిపై ఒక నిర్ణయం వెలువడ వచ్చునని వినికిడి.

నెల్లూరు ముచ్చట్లు

3వ పేజీ కొరవ

వివేకా కుమారుడితో గొడవపడ్డ వారిపై రౌడీషీట్లు!

రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి చిన్న కుమారుడు రంగమయూర్‌తో జూలై 24తేది రాత్రి లీలా మహల్‌లో గొడవపడ్డ ముస్లిం యువకులపై రౌడీ షీట్లు తెరిచారు. హాల్‌లో జెండావీధికి చెందిన ఒక యువజంటతో మయూర్ స్నేహితుడొకడు అసభ్యంగా ప్రవర్తించడంతో గొడవ జరిగింది. ఈ వ్యవహారంలో ముస్లిం యువకులపై కేసులు లేకుండా వివేకా పెద్ద మనస్సుతో వ్యవహరించారని ఆయన అనుచరులు ప్రచారం చేశారు. దీనికి విరుద్ధంగా వన్‌టౌన్ ఎస్‌ఐ 29తేది బాధిత యువకులపై రౌడీషీట్లు తెరిచే కార్యక్రమం మొదలు పెట్టాడు. వివేకా ప్రమేయంతో కేసులు పెడితే పరవాలేదు. వన్‌టౌన్ ఎస్‌ఐ ఆయన మెహర్బానీ కోసం ఈ పని చేసుంటే మాత్రం ఈ వ్యవహారాన్ని పరిశీలించి న్యాయం చేయండి ఎస్పీగారు...

సోమిరెడ్డి ఆనం వ్యతిరేకి!

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి సోమి రెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆనం కుటుంబ వ్యతిరేకని, అటువంటి ఆయన్ను వారితో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకొన్నాడని కొమ్మి లక్ష్మయ్యనాయుడు అనడం సత్యదూరమని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు బీద రవిచంద్ర చెప్పుకొచ్చారు. 25వ తేది సాయంత్రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కొమ్మి లక్ష్మయ్య నాయుడిని ఆత్మకూరు నియోజకవర్గ సమీక్షా సమావేశంలో చంద్రబాబునాయుడు పల్లెత్తు మాట అనలేదు. ఆయనే బయటకు వచ్చేశారు. నేను శాసన మండలి ఎన్నికల్లో ఓడిపోవడానికి వేరే కారణాలున్నాయి. చంద్రమోహన్‌రెడ్డి, నేను కలసి జిల్లా పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసినా ఆయన ఎప్పుడూ బీద సోదరులను అణగతొక్కే పనిచేయలేదన్నారు.

సాయిబాబా దేవాలయంలో దసరా ఉత్సవాలు!

నెల్లూరు గాంధీనగర్‌లోని షిర్డిసాయిబాబా మందిరంలో విజయదశమిని పురస్కరించుకొని బాబా మహాసమాధి ఉత్సవాలు అక్టోబర్ 6వ తేది నుంచి 8వ తేది వరకు జరుగుతాయి. ప్రతిరోజు ఉదయం బాబాకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, సహస్రనామపూజలు జరుగుతాయి. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బాబా భక్తులను ఈ ఉత్సవాలకు తరలి రమ్మంటున్నాడు మందిరం పాలకవర్గ చైర్మన్ మన్నెం అమర్‌నాథ్‌రెడ్డి.

ముత్యాలమ్మ నవరాత్రోత్సవాలు

తూర్పు కనుపూరు గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ దేవస్థానంలో నవరాత్రి మహోత్సవాలు 28వ తేది మొదలయ్యాయి. 1వ తేది అమ్మవారికి మహాలక్ష్మి, 2వ తేది కాళికాదేవి, 3వ తేది సరస్వతిదేవి, 4వ తేది దుర్గా, 5వ తేది మహిషాసురమర్ధిని, 6వ తేది గ్రామోత్సవం జరుగుతుంది. అమ్మవారి భక్తులను ఈ ఉత్సవాలకు తరలి రమ్మంటున్నాడు ధర్మకర్తల మండలి చైర్మన్ వేమారెడ్డి మురళీమోహన్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి ఆవుల వెంకటేశ్వర్లు.

జొన్నవాడలో దసరా

జొన్నవాడలోని మల్లికార్జునస్వామి కామాక్షి తాయి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు 28వ తేది ప్రారంభమయ్యాయి. ఇవి అక్టోబర్ 6వ తేది వరకు జరుగుతాయి. 30వ తేది రక్తబీజ వధ, 1వ తేది మధుకైటభ వధ, 2వ తేది భండాసుర వధ, 3వ తేది సరస్వతి, 4వ తేది దుర్గ, 5వ తేది మహిషాసుర మర్ధిని అలంకారాలతో అమ్మవారు భక్తులకు కనువిందు చేస్తారు. 6వ తేది విజయదశమిని పురస్కరించుకొని గ్రామోత్సవం నిర్వహిస్తారు. ప్రతిరోజు సాయంత్రం శ్రీ సూక్త పారాయణ, దేవీ సప్తశతి, దేవీభాగవత పారాయణ కార్యక్రమాలుంటాయి. భక్తులు ఈ ఉత్సవాలకు విచ్చేసి కామాక్షమ్మ ఆశీర్వచనాలు పొందమంటున్నాడు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేగూరు రవీంద్రరెడ్డి.

అందుబాటులో లేని ఆధార్ అప్లికేషన్లు

ఆధార్ కార్డులు పొందేందుకు అవసరమైన అప్లికేషన్లు తగినన్ని ఏజెన్సీల వద్ద అందుబాటులో లేవు. దీనివల్ల ఈ కార్డులు పొందేందుకు దరఖాస్తు చేయను జనం ఇబ్బందులు పడక తప్పడం లేదు. ఒకవేళ ఈ దరఖాస్తు దొరికినా అది ఇంగ్లీషులో వుండడంతో దాన్ని భర్తీచేయను బయటకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి. ఐదుగురు కుటుంబ సభ్యులున్న కుటుంబం ఆధార్ అప్లికేషన్ తీసుకొని భర్తీచేసి ఆ తర్వాత వీడియోగ్రఫీ ప్రక్రియ పూర్తికాను పూర్తిగా ఒక పూట వెచ్చించక తప్పడం లేదు. ఆధార్ కార్డులు కావాలంటే ఓ పూట సెలవు పెట్టక తప్పని పరిస్థితి ఉద్యోగులది. ఆధార్ కేంద్రాల వద్ద ఇంగ్లీషు దరఖాస్తు పూర్తిచేసే బాధ్యత కూడా ఇవి తీసే ఏజెన్సీ ఉద్యోగులకు అప్పగించక తప్పదు.

విఆర్ కళాశాలపై విచారణ జరిపించాలి

విఆర్ కళాశాలలో అవినీతి రాజ్యమేలుతున్నదని, ట్రస్టు పేరుతో ఆస్తులను దిగమింగుతున్నారని ఎబివిపి ఆరోపించింది. జాయింట్ కలెక్టర్ సౌరభ్ గౌర్‌ను కలసి వినతి పత్రం అందించారు ఎబివిపి నేతలు. ఈ సందర్భంగా వారు కళాశాల అవినీతి అక్రమాలపై సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కళాశాలలో వెంకటగిరి రాజా విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరారు.

పైపులైన్ పనులు నిలిపివేయాలి

కనిగిరి రిజర్వాయర్ నుంచి ఇఫ్కో కిసాన్ సెజ్ స్థలం వరకు జరుగుతున్న పైపులైన్ నిర్మాణాన్ని నిలిపివేయాలని జిల్లా రైతు సంఘం కలెక్టర్ శ్రీధర్ రెడ్డిని కోరింది. సంఘం అధ్యక్షుడు మలిరెడ్డి రవీంద్ర నాథ్‌రెడ్డి, సభ్యుడు బాలకొండయ్యలు ఆయన్ను కలసి విన్నవించారు. రైతుల నుంచి పొలాలను తీసుకొన్న సంస్థ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకుండా నీటివసతి పొంది వాటిని విదేశీ సంస్థలకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నాదని ఫిర్యాదు చేశారు.

అక్టోబర్ 2 నుంచి జలప్రభ

గాంధీ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 2 నుంచి ఇందిర జలప్రభ పథకాన్ని జిల్లాలో చేపట్టనున్నారు. దీనికోసం 25వేల ఎకరాల భూమిని అభివృద్ధి చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు డ్వామా పిడి యుగంధర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 42 మండలాల్లో 40 కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు.

50 మంది విద్యార్థుల ఎంపిక

సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలల్లో విద్యనభ్యసించేందుకు నిర్వహించిన లాటరీ విధానంలో 50 మంది విద్యార్థులను అధికారులు ఎంపిక చేశారు. సెప్టెంబర్ 22వ తేది ఎంపికలు జరిగాయి. సాంఘిక సంక్షేమ శాఖ డిడి విశ్వ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ లాటరీ ఎంపికలు నిర్వహించారు.

రెండు దూడలకు జన్మనిచ్చిన గేదె

కావలి రూరల్ మండలం మామిళ్లదొరువులో ఒక గేదె రెండు దూడలకు జన్మనిచ్చింది. సహజంగా ఒక దూడనే ఈస్తుంటాయి గేదెలు. దీనికి భిన్నంగా ఒకసారి రెండు దూడలు పుట్టడంతో ఈ వింతను చూసేందుకు చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తున్నారు.

సన్‌షేడ్ కూలి గాయాలు

నెల్లూరు జాకీర్‌హుస్సేన్ నగర్‌లోని మునిసిపల్ పాఠశాల సన్‌షేడ్ కూలి ఇద్దరు కూలీలు, విద్యార్థులు గాయాలపాలయ్యారు. అదనపు గదులను నిర్మిస్తుండగా ఒక్కసారిగా గోడకూలడంతో ఇద్దరి కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యాయి. ఎంత మేర నాణ్యతతో భవనాలు కడుతుండేది ఈ సంఘటన రుజువు చేసింది.

పోలేరమ్మ హుండీ ఆదాయం

వెంకటగిరి పోలేరమ్మ హుండీ ఆదాయం గణనీయంగా పెరిగింది. 23వ తేది లెక్కింపు జరపగా 8.97 లక్షల ఆదాయం వచ్చింది. గత ఏడాది హుండీ ద్వారా 5.52 లక్షలు రాగా ఈ ఏడాది షుమారు మూడు లక్షల రూపాయల మేర పెరిగినట్లు ఆలయ కమిటీ తెలిపింది.

సీతారామయ్య మరణం

వెంకటగిరి నట సమాఖ్య అధ్యక్షుడు గాజుల పల్లి సీతారామయ్య(79) ఇటీవల మరణించారు. వెంకటగిరిలో నట సమాఖ్య ఆధ్వర్యంలో లెక్కలేనన్ని రాష్ట్రస్థాయి నాటక పరిషత్ పోటీలు నిర్వహించిన ఘనత సీతారామయ్యది. వృత్తిరీత్యా చేనేత శాఖలో ఉద్యోగిగా పనిచేసిన ఆయన ప్రవృత్తి రీత్యా నటుడు, రచయిత, దర్శకుడు. వెంకటగిరిలోని లయన్స్ క్లబ్, దివ్య జీవన సంఘంలలో కూడా ఆయన సేవలపారం. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె వున్నారు. వారి కుటుంబానికి మా సానుభూతి.

దొంగలు బాబోయ్... దొంగలు!

జిల్లాలో పగలు రాత్రి తేడా లేకుండా దొంగతనాలు జరుగుతున్నాయి. గత రెండేళ్లుగా జిల్లాలో తొమ్మిది కోట్ల 70 లక్షల రూపాయల సొత్తును దొంగలు దోచేయగా పోలీసులు నాలుగున్నర కోట్ల రూపాయలు మాత్రమే రికవరీ చేయగలిగారు.



ఎన్ని నేర సమీక్షలు చేసినా ఫలితం ఏముంది?

జిల్లాలో దొంగతనాలు అధికమౌతున్నాయి. పోలీసులు ఎన్ని నిఘా చర్యలు తీసుకొంటున్నామని చెప్తున్నా, సిబ్బందిని పెంచినా రోజురోజుకు దొంగతనాలు జోరందుకొంటూనే వున్నాయి. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాలంటేనే ప్రజలు హడలి పోతున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా దొంగలు జొరపడి చేతివాటం ప్రదర్శిస్తుండడంతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది. అడపాదడపా చిన్నా చితక దొంగలను పట్టుకొంటున్నా దొంగతనాల జోరుకు కళ్లెం వేయలేకపోతున్నారు పోలీసులు. గత రెండేళ్ల కాలంగా దొంగతనాలు పెరిగాయి. నెల్లూరు, కావలి తదితర ప్రాంతాలలో వీటి సంఖ్య అధికంగా వుంటోంది. చివరకు కేంద్రబలగాల పహరా వున్న షార్‌లో కూడా దొంగతనాలు జరుగుతున్నాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా వుందో అర్థమవుతోంది.

జిల్లావ్యాప్తంగా గత రెండేళ్లకాలంలో జరిగిన దొంగతనాలను పరిశీలిస్తే దొంగలు ఎంతగా బరితెగించి వ్యవహరిస్తున్నారో అర్థమవుతుంది. 2009 సంవత్సరంలో జిల్లాలో 791 కేసులు నమోదు కాగా, 2010లో 1023 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 600లకు పైగా దొంగతనాల కేసులు నమోదైనాయి. వీటిని గమనించినట్లయితే ప్రతి ఏడాది చోరీల సంఖ్య పెరుగుతుండడం కన్పిస్తోంది. దీంతో ప్రజలు నష్టపోతున్నారు. మరోవైపు రికవరీలు నామమాత్రంగా వున్నాయి. 2009లో 3.1 కోట్ల రూపాయల విలువైన నగదు, బంగారు, వెండి వస్తువులు చోరీకి గురికాగా, అందులో కేవలం 1.4కోట్లు మాత్రమే రికవరీ చేయగలిగారు. 2010లో 6.61 కోట్ల రూపాయల విలువైన సొత్తు చోరీకి గురైతే 4 కోట్లమేర రికవరీ చేయగలిగినట్లు సమాచారం. ఇందులోనూ పలుకుబడిగల వారికే ప్రాధాన్యం లభిస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడాది మాగుంట లేఅవుట్‌లో నివసించే ఒక వైద్యుడి ఇంట్లో చోరీ జరిగితే ఇంతవరకు అతీగతీ లేదు. ఇలాంటి కేసులు అనేకం. దొంగతనం వలన నష్టపోయిన సామాన్య ప్రజలకు రికవరీలు అందడం గగనం. పాతనేరస్తులపై నిఘా కొరవడడం కూడా ఈ దొంగతనాలు అధికం కావడానికి కారణమనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కాలంలో పోలీసులు కొందరు దొంగలను పట్టుకొని ఫోటోలకు ఫోజులిచ్చి రికవరీ చేసినట్లు చెప్పుకొన్నా అవి నామమాత్రం. దొరికిన దొంగలను పరిశీలిస్తే వీరంతా పాత నేరస్తులే అన్న విషయం వెల్లడి అవుతోంది. జైలుకెళ్లి బెయిల్‌పై వచ్చి తిరిగి దొంగతనాలకు పాల్పడుతున్నా వారి కదలికలపై నిఘా వుంచడంలో పోలీసులు విఫలం అవుతుండడంతో దొంగతనాలు జోరుగా సాగుతున్నాయి. నెల్లూరు నగరంలో చోరీల నివారణకు ప్రత్యేక విభాగం వుంది. ఆరు పోలీస్‌స్టేషన్లలో ప్రత్యేకంగా ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు పనిచేస్తున్నారు. వీరందరిని సమన్వయం చేసుకొని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్) పని చేస్తుంటుంది. అక్కడా ప్రత్యేకంగా నియమించిన సిబ్బంది వున్నారు. ఇంత నెట్‌వర్క్ సమర్థులైన పోలీసు అధికారులు వున్నా దొంగతనాలను పూర్తి స్థాయిలో అరికట్ట లేకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

గట్టి సమ్మె చేస్తున్న కంప్యూటర్ టీచర్లు!

ప్రభుత్వ పాఠశాలల్లో ఏజెన్సీల ద్వారా నియమితులైన కంప్యూటర్ టీచర్లకు కేవలం 2500 రూపాయలను నెలకు జీతంగా ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జ.ఓ నెం.3 ప్రకారం తమకు 10,300 రూపాయలు జీతంగా చెల్లించాలని వీరు గత రెండు వారాలుగా గట్టి సమ్మె చేస్తున్నారు.

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న కంప్యూటర్ టీచర్లు సెప్టెంబర్ 15వ తేది నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్నారు. నగరంలోని జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు పలు ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా సంఘాల నేతలు మద్దతు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న కంప్యూటర్ టీచర్లకు కనీసవేతనాల అమలు, ప్రతినెల నిర్ణీత గడువులోగా వేతన చెల్లింపు, పి.ఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా చెల్లించాలన్నది వీరి డిమాండ్. పలు దఫాలు ఆందోళన నిర్వహించినప్పటికీ ప్రభుత్వం వైపు నుంచి కనీస స్పందన లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. కేంద్రప్రభుత్వ నిధులతో సాంకేతిక విద్యా పథకం (ఐటిసి) ద్వారా కంప్యూటర్ విద్యనందిస్తున్నారు. ప్రైవేటు ఏజన్సీల ద్వారా కంప్యూటర్ టీచర్ల నియామకం జరిగింది. వీరికి 1901 రూపాయల నుంచి 2500 రూపాయల మధ్య వేతనాలను చెల్లిస్తున్నారు. ఈ వేతనాలు కూడా మూడు, ఆరు నెలలకోసారి ఏజన్సీలు చెల్లిస్తుండడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంప్యూటర్ టీచర్లు తమ విధులనే కాకుండా ఆ పాఠశాలలో ఎవరైనా ఉపాధ్యాయుడు పాఠశాలకు రాని ఎడల పాఠాలు బోధించమని ఒత్తిడి చేస్తుంటారు. భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని భయాందోళనల మధ్య విధులు నిర్వహించాల్సి వస్తుందని పలువురు కంప్యూటర్ టీచర్లు వాపోతున్నారు. రాష్ట్రప్రభుత్వం జారీ చేసిన జి.ఓ నెం.3 ప్రకారం కంప్యూటర్ టీచర్లకు నెలసరి వేతనం 10,300 రూపాయలు చెల్లించాలి. అలాగే కార్మికశాఖ జారీచేసిన జిఓ నెం.6 ప్రకారం నెలసరి వేతనం 6,300 చెల్లించాల్సి వుంది. కార్మికశాఖ జారీ చేసిన జిఓ ప్రకారం కంప్యూటర్ టీచర్లకు వేతనం చెల్లించాలని ఏజన్సీలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకొంది. అయితే ఈ ఒప్పందాన్ని సంబంధిత ఏజన్సీలు అమలు చేయడం లేదు. ఒప్పందాన్ని ధిక్కరిస్తున్న ఏజన్సీలపై రాష్ట్రప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో పాఠశాల విద్యాశాఖ అధికారుల పాత్ర కూడా వుంటుందని కంప్యూటర్ టీచర్లు వ్యాఖ్యానిస్తున్నారు. ఏజన్సీల నిర్వాహకులకు అధికారులు అండగా నిలచి తమకు అన్యాయం చేస్తున్నారని ఆందోళన చెందుతున్నారు. జిఓ నెం. 4459 ప్రకారం అమలు కావాల్సిన 15 క్యాజువల్ సెలవులు, 120 రోజుల మెటర్నిటీ సెలవులు, సక్రమంగా అమలు చేయడం లేదు. నెల్లూరు జిల్లాలో నెట్ ఏజన్సీ కంప్యూటర్ టీచర్ల వద్ద నుంచి ముందుగా 3000 రూపాయలు డిపాజిట్‌గా తీసుకుంటుంది. ఆందోళన చేస్తేనే తీసుకున్న డిపాజిట్లను తిరిగి చెల్లిస్తున్నారు. లేదంటే ఇవ్వట్లేదంటున్నారు. ప్రభుత్వం వైపు నుంచి తమ డిమాండ్ల సాధనకు హామీ వచ్చే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని కంప్యూటర్ టీచర్ల సంఘం నేతలు స్పష్టం చేశారు.



శ్రీ షిరిడి సాయిబాబా విజయదశమి
మహాసమాధి మహోత్సవము

తేది 06-10-2011 గురువారం నుండి
తేది 08-10-2011 శనివారం వరకు
విజయదశమి
మహాసమాధి మహోత్సవములు
జరుగును.

ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి బాబా వారికి
మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు
సహస్రనామ పూజలు జరుగును.

పై పూజలలో పాల్గొను భక్తులు మందిర గుమాస్తా వద్ద 75/-లు చెల్లించి
పూజలలో పాల్గొని బాబా వారి తీర్థప్రసాదములు స్వీకరించి
బాబావారి కృపకు పాత్రులగుదురని కోరుచున్నాము.

సాంస్కృతిక కార్యక్రమాలు : పై దినములలో ప్రతిరోజూ
సాయంత్రం 7గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును.

ఇట్లు కార్యవర్గం
శ్రీ షిరిడి సాయిబాబా మందిరం
గాంధీనగర్, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్ : 2327771

Regn.No. : RN 1156 / 57 J/Nellore/008/09-11

నాలుగో కృష్ణుడొస్తాడా?

- కిరణ్‌పై కేంద్రం అసంతృప్తి.
- తెలంగాణ నేతలకు అవకాశం.
- గవర్నర్ నివేదికలే కీలకం.




రాష్ట్రానికి మరొకసారి కొత్త ముఖ్య మంత్రి రానున్నాడా? ఇటు హైదరాబాదు, అటు ఢిల్లీ నగరాలలో ఈ పుకారు జోరుగా షికారు చేస్తున్నది. సకల జనుల సమ్మెతో స్తంభించిపోయిన ప్రభుత్వ పాలనను పునరుద్ధరించడానికి,రాజకీయంగా ఏర్పడిన గందరగోళ పరిస్థితులను నివారించడానికి, కాంగ్రెస్ పట్ల కోపంతో కుతకుతలాడుతున్న తెలంగాణ ప్రజలను శాంతింపచేయడానికి, రాష్ట్ర విభజనకై జరిగే చర్చలలో ఉభయ ప్రాంతాల మధ్య సంయమనం పాటింపచేయడానికి ఒక నూతన నేతను రంగంలోకి దించాలని ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు ఆలోచన చేస్తున్నట్లు వార్తలొస్తున్నాయి.

ప్రస్తుత ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి వ్యవహారశైలి కేంద్ర పెద్దలెవరికీ నచ్చడం లేదు. రాయలసీమకు చెందిన రెడ్డి యువకుడిగా కిరణ్‌కుమార్‌రెడ్డి సమర్ధవంతంగా పని చేస్తాడని, జగన్ దూకుడుకు ముక్కుతాడు వేస్తాడని, అందరినీ కలుపుకొని పోతాడని భావించి ఆయనకు అవకాశమిచ్చాడు హోం మంత్రి చిదంబరం. కానీ ఆ అంచనాలు వేటిలోనూ కిరణ్ కేంద్ర నేతలకు సంతృప్తి కల్గించలేక పోయాడు. ముఖ్యమంత్రి అనే వాడు అందరితో కలిసి మెలిసి తిరగాలి. కానీ కిరణ్‌కుమార్ రెడ్డి అంతర్ముఖుడు. తనలో తాను ఆలోచనలు చేయడం, తనకు తానే నిర్ణయాలు తీసుకోవడం ఆయన నైజం. దానితో మంత్రివర్గంలోని ముఖ్యులతో కూడా ఆయనకు సఖ్యత లేదు. అందరిలోనూ అసంతృప్తి. ఎమ్మెల్యే లైతే ముఖ్యమంత్రిని కలవడం మానుకొన్నారు. ఎన్నిసార్లు కలిసినా ఏమి ప్రయోజనం లేదన్న నిరాశ వారిని వేధిస్తున్నది. ప్రభుత్వ యంత్రాంగంలో కూడా అదే రకమైన నిర్లిప్తత తాండవిస్తున్నది. ఎవరినీ సంతోష పెట్టలేక పోతున్నాడు కిరణ్‌కుమార్ రెడ్డి. ప్రభుత్వం మీద కానీ, పార్టీ మీద కానీ పట్టు దొరకడం లేదాయనకు. జరగనున్నది జరగక మానదన్న కర్మ సిద్ధాంతంతో సకల జనుల సమ్మెను గాలికి వదిలేశాడు. సమ్మె నివారణకు కానీ, దానివల్ల ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాలను తొలగించడానికి కానీ చిన్నపాటి ప్రయత్నం చేయడం లేదు. జగన్ ప్రాబల్యాన్ని నిరోధించడంలో కూడా కిరణ్ ఇప్పటివరకు స్పష్టమైన ఫలితాలను సాధించలేక పోయాడు. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే మనోబలం ఆయనలో కలగడం లేదంటే, రాజకీయంగా తనపై తనకే నమ్మకం లేదని అర్థం.

తెలంగాణ సాధన కోసం ఇప్పటి వరకు జరిగిన ఉద్యమాలు వేరు. ఒకసారి తెలంగాణ ఇస్తామనే సానుకూలత వ్యక్తం చేసిన తర్వాత ప్రజల మధ్య చెలరేగే భావోద్రేకాలు వేరు. అవి చాలా తీవ్రస్థాయిలో వుంటాయి. నీళ్లు, కరెంట్, బొగ్గు వంటి వనరుల పంపకంలో తమకు అన్యాయం జరగడం లేదన్న నమ్మకం ఉభయ ప్రాంతాలలో కల్గించాలి. అందులో ఏ మాత్రం తేడా వచ్చినా రాష్ట్రం అగ్ని గుండంగా మారుతుంది. లౌక్యం, మాట చతురత, రాజనీతిజ్ఞత, అందరితో కలిసిపోయి, అందరి విశ్వాసం చూరగొనే తత్వం వంటి లక్షణాలున్న నాయకుడుంటే తప్ప ఇటువంటి సున్నిత సమస్యలను అధిగమించలేరు. ఈ కోణంలో చూసినప్పుడు కిరణ్‌కుమార్ రెడ్డికి అంత పెద్ద బాధ్యత అప్ప చెప్పడం ఆత్మహత్యా సదృశ్యం అవుతుందన్న భయం కేంద్ర నేతలలో కలుగుతున్నదని చెప్తున్నారు. అందువల్లనే నాలుగో కృష్ణుడిని రప్పించే ఆలోచన చేస్తున్నారనే ప్రచారం జరుగుతున్నది.

కొత్త ముఖ్యమంత్రి తెలంగాణ ప్రాంతం నుంచే వుంటాడన్నది ఒక అంచనా. మర్రి చెన్నారెడ్డి తనయుడు శశిధర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి భక్తుడు జానారెడ్డిల పేర్లు పుకార్ల షికార్లలో వున్నాయి. శశిధర్‌రెడ్డి వివాదరహితుడు. ఏ వర్గానికీ చెందని వ్యక్తి. ఢిల్లీ పెద్దలతో దగ్గరి సంబంధాలున్నాయి. రాజకీయ మేధావిగా పేరుంది. ఆయన మీద ఎవరికీ కోపం లేదు, ప్రేమా లేదు. తన పనేదో తాను చేసుకపోవడం తప్ప ఎవరి విషయాలలోనూ వేలు పెట్టని సంయమనం వుంది. తెలంగాణ వాది అయినప్పటికీ, ఆ ఉద్యమంలో ఉద్వేగ భావనలు ఎప్పుడూ వ్యక్తం చేయలేదు. అందువల్ల ఆంధ్ర ప్రాంతంలో కూడా ఆయన పట్ల వ్యతిరేకత ఎదురుకాక పోవచ్చు. ప్రధానమంత్రికి శశిధర్‌రెడ్డి అంటే ప్రత్యేక అభిమానమని చెప్తారు.

అయితే శశిధర్‌రెడ్డి అభ్యర్థిత్వానికి కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి సుముఖుడు కాకపోవచ్చు. కేంద్ర నాయకత్వంలో జైపాల్‌రెడ్డి మాట బాగా చలామణిలో వుంది కాబట్టి, ఆయన అభీష్టానికి విరుద్ధంగా కొత్త ముఖ్యమంత్రి నిర్ణయం జరగక పోవచ్చు

కొరవ 14వ పేజీలో

మేకపాటి కేసులు నిజమే!

నెల్లూరు ఎమ్పీ మేకపాటి రాజమోహన్ రెడ్డి వ్యాపారాల మీద సిబిఐ దర్యాప్తు జరుగుతున్నదని గతవారం మేము ప్రచురించిన వార్త సంచలనం సృష్టించింది. మరే పత్రికలోనూ ఈ వార్త రాకపోవడంతో ఇది నిజమేనా అన్న సందేహం వ్యక్తం చేస్తున్నారు కొందరు. కానీ అది ముమ్మాటికీ నిజం. వారి కంపెనీలపై సిబిఐ ప్రాథమిక విచారణ జరుగుతున్నది.

"జమీన్‌రైతు" తమ మీద కక్ష కట్టి ఇటువంటి వార్తలు ప్రచురిస్తున్నదనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు రాజమోహన్‌రెడ్డి వర్గీయులు. ఆ అభిప్రాయం తప్పు. రాజమోహన్‌రెడ్డి గారి మీద మాకేమీ కక్ష లేదు. ద్వేషమూ లేదు. మాకు విశ్వసనీయంగా తెలిసిన వార్త కావడం, ప్రస్తుతం నడుస్తున్న సిబిఐ కేసుల పరంపరలో నెల్లూరుకు చెందిన ప్రముఖుడు చిక్కుకోవడం ఇదే ప్రథమం కావడంతో ఆ వార్త ప్రచురించామే తప్ప, మరే ఉద్దేశ్యమూ లేదు. మేము వ్రాసిన అంశాలు వేటినీ రాజమోహన్‌రెడ్డి వర్గీయులు నిజం కాదని చెప్పడం లేదు. విదేశీ పెట్టుబడులు, వేల కోట్ల బ్యాంక్ అప్పులు, విలాసవంతమైన పడవ సుఖాలు వంటివన్నీ వాస్తవాలే అని వారూ ఒప్పుకొంటున్నారు. కానీ వాటిని వార్తగా చూడడం వారికి కంటగింపుగా వుంది అంతే.

ఆర్డీఓపై వివేకా కారాలు మిరియాలు!

బుదలో పొర్లాడే పందికి, మంచినీటి సరస్సు చూస్తే ఒళ్లు మండడం సహజం. నెల్లూరు ఆర్డీఓ మాధవీలత గారి విషయంలో రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి పరిస్థితి అట్లనే వుంది పుడు. కనుపర్తిపాడు చెరువును దురాక్రమించి, ఇళ్ల స్థలాలుగా మార్చి, అమ్ముకొంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులకు నోటీసులు జారీ చేశారు ఆర్డీఓ. ఆ ఆక్రమణదారులు తన అంతేవాసులని తెలిసి కూడా నోటీసులిచ్చిందన్న కడుపు మంట ఆపుకోలేక ఆమె మీద కారాలు మిరియాలు నూరుతున్నాడు వివేకా. ఆర్డీఓ ఏసి గదులలో కూర్చుని పని చేస్తున్నారని, ప్రభుత్వ పథకాల అమలు సక్రమంగా జరిపించడం లేదని, ఆమె మీద కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నానని ఆగ్రహం వెలికక్కాడు. ఇక్కడ నుంచి త్వరలోనే బదలీ చేయించి వేస్తానని శపథం పట్టాడు.

మహాఘనత వహించిన ఆనం సోదరులు నెల్లూరు నగరాన్ని ఎంత అనాగరిక ప్రదేశంగా మార్చి వేస్తున్నారో తెలుసుకోవడానికి ఇది మరొక ఉదాహరణ. తమ అక్రమాలు, అన్యాయాలకు వంతపాడుతూ, తమ మోచేతి నీళ్లు త్రాగే అధికారులు మాత్రమే నెల్లూరు నగరంలో పని చేయాలన్నది వారి తత్వం. అందుకు విరుద్ధంగా, ఆక్రమణలు అడ్డుకొనేవారంటే ఒళ్లు మంట. మాట వినని అధికారులను నోటికొచ్చినట్లు బూతులు తిట్టి, భయపెట్టి తమ దారికి తెచ్చుకోవడం, కాదంటే బదలీ చేయించడం అలవాటై పోయింది వారికి. కలెక్టర్ గారైనా ఈ దుర్మార్గానికి అడ్డుకట్ట వేసి, నీతిగా పనిచేస్తున్న ఆర్డీఓ గారికి అండగా నిలవడం అవసరం. లేదంటే నెల్లూరు పందులు పొర్లాడే బురదగుంటగా మాత్రమే మిగిలి పోతుంది.

జగన్ మోజు తగ్గలేదు

మొదటి పేజీ కొరవ

సాక్షి పత్రిక, టీవీ ఛానళ్లు సైతం మూతపడే ప్రమాదం వుంది. క్షణక్షణం జైలు భయంతో చస్తూ బ్రతుకుతున్నాడు జగన్.

ఈ వార్తలన్నీ పత్రికలలో విస్తారంగా వస్తున్నాయి. అవినీతి బురదలో కూరుకపోయిన జగన్ విశ్వరూపాన్ని సవివరంగా చిత్రిస్తున్నాయి. అంతగా భ్రష్టుపట్టిన రాజకీయవాదికి ప్రజల నుంచి అంత ఆదరణ లభించడం నిజంగా ఆశ్చర్యకరం.

ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చినా, ఎన్ని కేసులు మెడకు చుట్టుకొన్నా, ప్రజా సంపదను వూహించని స్థాయిలో దోపిడీ చేశాడన్న నిజం బయటపడినా జగన్ పట్ల జనంలో మోజు తగ్గక పోవడానికి ఒకే ఒక కారణం – రాజశేఖర్‌రెడ్డి పట్ల వున్న కృతజ్ఞత. ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాలను స్పృశించాయి. ఆయన్ను వారి జీవితాలకే కాదు, మనసులకూ దగ్గర చేశాయి. ఆయన ఇప్పుడు బ్రతికి వుంటే ఏమి జరిగేదో మనకు తెలియదు. కానీ అకాలంగా చనిపోవడంతో ఆయన మీద వున్న ప్రేమ కాస్తా జగన్ మీద సానుభూతిగా పరిణమిస్తున్నది. అందువల్లనే కులం, మతం, పార్టీ అన్న తేడా లేకుండా సాధారణ ప్రజలు జగన్ పట్ల ఆసక్తి చూపుతున్నారు. మోజు ప్రదర్శిస్తున్నారు. కేసులు, ఆరోపణలు పక్కనపెట్టి మరీ అభిమానం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఆదరణే జగన్‌లో కొత్త ఆశలు రేకెత్తిస్తున్నది. ఇప్పుటికిప్పుడు ఎన్నికలు వస్తే తాను ఘన విజయం సాధించడం ఖాయమన్న నమ్మకాన్ని పెంచుతున్నది. సిబిఐ కేసులలో జైలుకు వెళ్లినా, తన పట్ల సానుభూతి పెరుగుతుందే తప్ప తరగదన్న అంచనాలో వున్నాడాయన. అయితే ఎన్నికలకు ఇంకా రెండున్న సంవత్సరాల వ్యవధి వుంది. అంతకాలం ఈ మోజును నిలబెట్టుకోవడం సాధ్యమా అన్నది అనుమానం. ఏదో ఒక రకంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలదోసి, ఆరేడు నెలల లోపల ఎన్నికలు జరపక తప్పని పరిస్థితి కల్పించాలన్నది జగన్ ప్రయత్నం. అందువల్లనే ఆయన తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి కెసిఆర్‌కు ఆర్థిక, హార్దిక సహకారం అందిస్తున్నాడని చెప్తున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వైఎస్ కుటుంబ భక్తులు తెలంగాణ ఉద్యమాన్ని హింసాయుతంగా మలచడానికి చేస్తున్న ప్రయత్నాలు జగన్ ప్రమేయంతో జరుగుతున్నవే అనే అనుమానం పోలీసు వర్గాలలో కూడా కలుగుతున్నది. అధిక సంఖ్యలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తన వైపుకు రప్పించుకొని కిరణ్ సర్కారును కూలదోయాలని చాలా ప్రయత్నమే చేశాడు జగన్. కానీ అది సఫలం కాలేదు. ఎమ్మెల్యేలు ఆశించిన స్థాయిలో ఆయన పక్షం చేరలేదు. సిబిఐ కేసుల తర్వాత వున్నవారు కూడా ఒకరొకరుగా జారుకొంటున్నారు. ఇప్పటికిప్పుడు బల పరీక్ష చేయవలసివస్తే, జగన్ పక్షాన నికరంగా నిలబడే వారు పట్టుమని పది మంది కూడా వుండరని చెప్తున్నారు. అందువల్లనే ఎమ్మెల్యేలను పదిలేసి, కెసిఆర్‌ను ఆశ్రయిస్తున్నాడు జగన్. తెలంగాణ ఉద్యమాన్ని ఇదే స్థాయిలో కొనసాగిస్తే, రాష్ట్రపతి పాలన ఖాయమని, అదే జరిగితే ఆరు నెలల లోపల ఎన్నికలు జరపక తప్పని పరిస్థితి వస్తుందని ఆశ పడుతున్నాడు జగన్. కానీ ఆయన ఆశల మీద నీళ్లు క్రుమ్మరిస్తూ, తెలంగాణ సానుకూల ప్రకటన ద్వారా ఉద్యమాన్ని ఉపశమింప చేసే ఆలోచనలో వుంది కేంద్ర ప్రభుత్వం.

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore. E-mail : jaminryot@yahoo.com